

# వక్రగతులు

అసిస్టెంటు ఇంజనీరు తెచ్చి ఇచ్చిన 'సర్వే' పటాలను పరిశీలిస్తున్నాను. గది బయట ఉండే కావలా బంట్రోతు వచ్చి "మిమ్మల్నెరిగి నాయ నెవరో మిమ్మల్ని చూడాలంటున్నారు" అని చెప్పాడు.

ఆశ్చర్యపోయాను.

ఆ గ్రామం దగ్గర వ్యవసాయం నిమిత్తం 'చిన్న తరగతి నీటివసరు' నొకదానిని కల్పించి అభివృద్ధి పరచడానికి సమగ్రమైన పథకాన్ని రూపొందించవలసినదిగా ప్రభుత్వం నన్ను నియమించింది.

ఆ గ్రామాన్నానుకొని ఒక యేరు పోతోంది. మామూలు రోజుల్లో ఎండిన ఇసుకతప్ప నీటి బొట్టైనా ఉండదు ఆ యేటిలో. కాని వర్ష ఋతువు ప్రారంభం కాగానే ఆ గ్రామానికి చేరువ లోని కొండల్లో కురిసిన నీరంతా వెల్లువయ్యే ప్రవహిస్తుంది ఆ యేటిగుండా. వర్షాకాలం ప్రారంభమైతే ఏ క్షణాల్లో ఆ యేటికి వరదలు వస్తాయో చెప్పడం అతికష్టం. మెరుపులా ఆకస్మికంగా దూసుకు వచ్చి ఆకస్మికంగా పోతాం టాయి. ఆ కారణాన తరచు ప్రాణనష్టం కూడ ఆ గ్రామానికి కలుగుతూంటుంది. ఆ యేటికి అడ్డుగా ఒక ఆనకట్టను కట్టి కేవలం వర్షాకాలాలో మాత్రమే ప్రవహించేనీటిని వృథాగా పోనీయ కుండా నిలుపచేసి, అవసరమైనపుడు వ్యవసాయా నికి ఉపయోగించుకోవడం ఈ పథకం యొక్క ఉద్దేశం. దీనివలన ఆ గ్రామానికి వరద బాధ కూడ నివారణ :మవుతుంది.

ఆ ప్రాంతం యొక్క నైసర్గిక స్వరూపాన్ని క్షుణ్ణంగా పరిశీలించడానికి అప్పటికి కొన్ని నెలలు ముందుగానే ఆ గ్రామంలో ఒక ఇంజనీరింగు శాఖ తెరువ బడింది. ఆ శాఖ బృందం ఆ ప్రాంతా న్నంతా 'సర్వే'చేసి నిమ్నోన్నత రేఖా పటాలున

(కాంటూరు పటాలు) తయారుచేసి సిద్ధపర చింది. ఆనకట్ట కట్టడానికి ఏ ప్రదేశం అను వుగా ఉంటుందో, ఎంత ఎత్తువరకు ఆనకట్ట నిర్మింపవలసి ఉందో, దానివలన ఎంత వైశాల్యం స్థలం మునిగిపోతుందో వగైరా స్వయంగా చూసి నిర్ణయించడానికి ఆ ముందురోజునే నేనా గ్రామా నికి చేరుకున్నాను. అంతవరకు ఆ గ్రామం ముఖాన్ని నేనెప్పుడూ చూడలేదు. ఆ గ్రామానికి రావడం అదే ప్రథమం. జ్ఞాపక మున్నంత వరకు నాకు తెలిసిన వ్యక్తులెవరూ ఆ గ్రామంలో లేదు. అందువలననే పన్నెరిగిన వ్యక్తి ఎవరో నన్ను చూడగోరుతున్నాడనగానే చాల ఆశ్చర్యానికి లోన య్యాను. ప్రవేశపెట్టమని చెప్పాను బంట్రోతుతో.

మరుక్షణాన గుమ్మం వద్దనుండే నన్నొక మారు యోగాదిగా పరికించి ఆ వ్యక్తి నా దగ్గ రకు నడచి వచ్చాడు. అజాను బాహుడై ఆరడు గుల పొడవుగల ఎత్తైన పల్చటి విగ్రహం. సూర్య కాంతికి మాడిన పచ్చటి దేహవర్ణం. ముప్ఫై పైబడిన వయసును సూచిస్తూ ముదిరిన మొహం. కాలరులేని మెడతో ఖద్దరు లాల్చీ, ఖద్దరు పంచె. భుజంపై ఖద్దరు కండువా పాదాలకు ఆకు చెప్పులు. సంస్కారాన్ని సూచించే ముఖ కవళికలు. — అయితే ఆ ప్రాంతం నుండి ఎన్నికైన శాసన సభ్యుడైనా అయి ఉండాలి లేక పోతే గాంధీతత్వం వంటబట్టిన బడిపంతులైనా అయి ఉండాలనుకున్నాను. ఎదుటనున్న కుర్చీపై కూర్చుండమని చేతితోనే సైగచేసి.

"ఎవరు మీరు ? ఏం పనిమీద వచ్చారు ?" అని ప్రశ్నించాను.

"నేను రాంబాబును." అంత కంటె ఎక్కువ చెప్పలేదావ్యక్తి.

నవ్వు వచ్చింది. వందలాది రాముడులు, రాంబాబులు, రామారావులు ఉంటారు తెలుగు వాళ్ళల్లో. ఆ సమాధానంతో అతనెవరో ఎలా గ్రహించాలో అర్థం కాలేదు.

"రాంబాబు అంటే ? కాస్త వివరంగా చెప్పండి" మరల ప్రశ్నించాను.

"అవును నీకు మేమంతా ఎలా జ్ఞాపకముం టాం ? భవిష్యత్తులోకి నీవు వేసిన ప్రతి అడుగు క్రిందా రాచబాట ఏర్పడింది. నీవు ముట్టిన ప్రతి విషయంలోను మూడు పూవులకు ఆరు కాయలై లభించింది. ఇప్పుడు నీకు మేమెట్లా కనిపిస్తాం ?"

చాల దురుసుగా వచ్చాయి మాటలు. అప్రతి భుణ్నయాను. అతి సౌమ్యంగా కనిపించే ఆ వ్యక్తి నుండి ఆ మాటలు రావడం చాల అసహజంగా తోచినది. దోషం నాలోనే ఉన్నదేమోనని తల పైకెత్తి పైకప్పు వంక చూస్తూ నా యెరికలో నున్న అటువంటి వ్యక్తి ఎవరైనా లీలమాత్రంగా నైనా గోచరిస్తాడేమోనని ఆలోచింప సాగాను. మరొకసారి అతనివైపు చూడాలని తల దించేకి సరికి అతని చూపులు నాతో కలిశాయి. అతను కూడ ఆ అవకాశంకోసమే చూస్తున్నట్టుగా అన్నాడు.

"క్షమించాలి. నా ఆవేశానికి నేను చాల సిగ్గు పడుతున్నాను. నిజానికి నేను మీకు తెలియవలసిన అవసరంగాన్ని మీకు జ్ఞాపకముండవలసిన అవ సరంగాని ఏమీ లేదు. మీరూ నేనూ సుమారు పదిహేను సంవత్సరాల క్రితం ఇంటర్మీడియేట్ కలసి చదివాం. కలసి చదివిన రెండు సంవత్సరాల రాలలోను బహుశా మనం ఒక్కసారి కూడ మాట్లాడుకొని ఉండం. అయినా అప్పటి నా జీవితం అప్పుడు కాలేజీలో చదివిన ప్రతి ఒక్కరిని ఆకర్షింపకుండా ఉండి ఉండదని నా విశ్వాసం. జ్ఞాపకం తెచ్చుకోడానికి ప్రయత్నిం చండి."


జ్ఞాపకాల తెరలగుండా ఎక్కడో దూరాన, అలలలో చెదిరే ప్రతిబింబం వలె ఒక అస్పష్ట మైన రూపం ప్రత్యక్ష మయింది. మొదట అప్పటి స్థానిక దినపత్రికలోకి ఎక్కిన ఒకవార్త తళుక్కుమంది. ఒక అందమైన అబ్బాయి మొహం, మిగతా వివరాలు క్రమంగా జ్ఞప్తికి వచ్చాయి.

అప్పుడు అందరూ అతనిని 'రావ్స్' అని పిలిచేవారనుకుంటాను. వయసుకి మించి ఎదిగిన శరీ రం కావడంవలన అప్పటికే అందరిలోకి పొడ వుగా కనిపించేవాడు. నవయావ్వనంలోకి అడుగు పెడుతున్న వయసు. కోలమొహం. మొహం లోని మసువుదనం ఇంకా పోలేదు. సూమాగు మీసాలు, వంకుల జుత్తు. ఎల్లప్పుడు ఇస్త్రీ మడతలు నలగని బట్టలతో 'ఇన్‌షర్ట్'చేసి తిరిగే వాడు. తరచుగా క్లాసులు ఎగ్గొట్టేవాడని జ్ఞాప కం. సుమారు డెబ్బై మంది ఉండే క్లాసులో ఎవరు ఎప్పుడు వస్తారో ఎవరు ఎప్పుడు రారో గుర్తుండడం కష్టం. ఇంటర్మీడియేట్ మొదట్లో రాంబాబు ఎవరో ఎవరికీ తెలియదు. కొన్ని మాసాలు గడచిన పిదప అతని ఉనికి.... కాలేజీలో ఏ దిశన ఉన్నా స్పష్టంగా తెలిసేవి. ముఖ్యంగా ఏనాడైనా క్లాసులో నిశ్శబ్దంగా పాఠాలు జరిగా యంటే ఆ రోజు రావ్స్ క్లాసులో లేడన్నమాట.

మధ్య మూడడుగుల దారితో క్లాసుకిరు ప్రక్కలా బెంచీలుండేవి. ముందువరుసలో ఒక ప్రక్క సుమారు పదిమంది విద్యార్థినులు కూర్చుండేవారు. విద్యార్థినులకు వెనుకనున్న బెంచీని పూర్తిగా ఖాళీగా వదిలేసి మిగతా బెంచీలపై మాత్రమే విద్యార్థులు కూర్చోవాలి. దానికి కారణం నిజమేంతో తెలియదుగాని, ఆ కాలేజీలో ప్రవేశించగానే ప్రతి విద్యార్థికీ సీనియర్ విద్యార్థులు కథలాగ చెబుతారు : అనగనగ ఒక నాడు, విద్యార్థులు విద్యార్థినుల వెనుక కూర్చునే రోజుల్లో, ఒకానొక విద్యార్థిని క్లాసు ముగిసిన పిదప బయటకు వచ్చి, తన నిడుపాటి వాలుజడను ముచ్చటగా సవరించుకొనుటకై వామహస్తమును వెనుకకు పోనీయగా సగమైయున్న మొండి జడ యొకటి తగిలె.


క్లాసుకు హాజరైనపుడల్లా రాంబాబు తప్పని సరిగా విద్యార్థినుల వెనుక బెంచీలో (ఒక బెంచీని ఖాళీగా వదిలేసి !) స్థానం ఆక్రమించుకొని తన చేష్టలతో రోజంతా క్లాసుకు బోలెడంత వినోదాన్ని కల్పించి పెట్టేవాడు. క్లాసులోని ప్రతి విద్యార్థినీ, వారి ప్రతి ప్రవర్తన అతని విమర్శలకు గురి అయ్యేది. క్లాసురూమ్‌లో లెక్చరరు ఉంటేతప్ప లోనికి ప్రవేశించే ఆచారం

52 వ పేజీ చూడండి



EFAR REGD

శ్రేష్ఠతకు సంకేతమైన గుర్తు



ప్రెషర్ స్టౌవ్‌లు
మోడల్స్ నెం. 1
నెం. 100 సోల్డింగ్
నెం. 100/1 సోల్డింగ్

రాసెక్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లి.,
శ్రీ భవన్ లోహార్ స్ట్రీట్, బొంబాయి-2.




ఐటెక్స్ (కాటుక)
శాస్త్రీయంగా తయారైనది
చిన్నపిల్లలకు కూడా వాడవచ్చును.
ఐటెక్స్ బిందీ
అనేక రంగులలో లభించును
అరవింద్ లేబరేటరీస్
పి. బి. 1415, మద్రాసు-17.
తెలంగాణా జిల్లాలకు, హైదరాబాద్
మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు
ప్రగతి ఏజెన్సీస్,
పులిపాటివారి వీధి, విజయవాడ-1.

చరకాశ్రమం ఫార్మసీ వారి
వైర్యొసాల్ రక్తశుద్ధి బిళ్ళలు
దీర్ఘకాల జీర్ణ సవామేహము, కురుపులు, వల్లు, రాగిరంగు మచ్చలు, తిమ్మెరలు, గజచర్మము, మంగు మచ్చలు, శోభి మచ్చలు హరించును.
60 బిళ్ళలు రు. 10/ పోస్టు 1-50.
కన్సల్టింగ్ ఫిజిషియన్ :
డా॥ వి. సుబ్బారావు, చర్మరోగ నిపుణులు,
గాంధీనగరం — విజయవాడ-3

పాదాలలో ఆనెలు
పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వేళ్ళు పాతుకుపోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళు తగిలిన త్రుళ్ళిపడు వారు పైపూతగా వాడిన వేళ్ళతోసహా మాయంచేయు గల సంజీవి. వెల పోస్టు ఖర్చులతో రు. 4-25న.పై.
కొక్కోకము చిత్రపటములు గలది. రు. 1-50
దాంపత్య రహస్యములు ... రు. 3-00
తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4-50
పోస్టు ఖర్చులు ప్రత్యేకము.
ప్రభ అండ్ కో.
3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1.

తగ్గింపు ధరలకు అమ్మకం



ఆకర్షణీయమైన రంగులలో విక్కలి అందమైన చేనేత చీరలు ఒక్కొక్కటి ధర రు 7/50. 2 చీరలు రు 14. 3 చీరలు రు. 20 పోస్టేజి, ప్యాకింగు ఉచితం.
ఉత్తమ రకం చీరలు 1కి రు. 14, 2 చీరలు రు. 25/- 3 చీరలు రు. 37/- పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం.
బహుమతులు - 2 చీరలు కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్. 3 చీరలు కొనువారికి ఒక బ్లవుస్, ఒక జత ఇయర్‌టాప్స్, కొద్ది స్టాకుగలదు. మీ ఆర్డరును వెంటనే పంపండి మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి. చీరలు నచ్చని యెడల సరియైన పరిస్థితిలో తిరిగి పంపిన ఖరీదు వాపసు చేయబడును
THE ROYAL STORES (APM6)
Post Box No. 1774. Delhi 6.

# వక్రగతులు

2వ పేజీ తరువాయి

విద్యార్థినులకు ఉండేదికాదు. లెక్చరర్ వచ్చే వరకు ద్వారం వద్దనే నిలబడి లెక్చరర్ లోనికి వెళ్ళగానే నీవు ముందంటే నీవు ముందని' వంతులు వేసుకొని 'క్యూ'లో వరుసగానో, లేక వంతులు తేలకపోతే ఒక్కసారిగా అంతా బిల బిలమంటూనో తమ స్థానాలు చేరుకొనేవారు.

"చూడండ్రా ! వీళందరకు పురుషులతో సమాన హక్కులు కావాలట ! లెక్చరర్ లేకపోతే క్లాసులో కూర్చోడానికి దమ్ములు లేవుగాని వీళ్ళు రాజ్యాంగం వెలగబెడతారట !" అని వాళ్ళకు వినిపించేటట్టు కాస్త బిగ్గరగానే అరచేవాడు వెనుకనుండి రాంబాబు. గొల్లుమనేవారు చుట్టు ప్రక్కలనున్న విద్యార్థులు.

తరువాత కొన్ని రోజులకు ఆ మాటలు విన డానికి విసుగెత్తో, లేక నిజంగానే ధైర్యం కలిగో లెక్చరర్ లేకపోయినా క్లాసులో కూర్చోవడం అలవాటు చేసుకున్నారు విద్యార్థినులు.

"అయితే సమాన హక్కులను ఉపయో గించుకోడంలో ట్రైనింగు తీసుకుంటున్నారన్న మాట. భేష్ ! వీళ్ళంతా రాజ్యాంగం ఏలడానికి పనికి వచ్చేట్టే ఉన్నారు" అని మరొక విధమైన విమర్శ వచ్చేది. అప్పుడు. రెండవ రకం విమ ర్శలో ప్రశంస ఉండడం వలన లాగుంది ఆ పద్ధ తిని మరి మార్చుకోలేదు విద్యార్థినులు.

మరొక రోజున విద్యార్థినులు తలలో పెట్టు కొని వచ్చే పూల గురించి ఈ విధంగా విమర్శిం చాడు రాంబాబు "మొక్కలపై పచ్చటి ఆకుల మధ్య, వయ్యారంగా, సన్నని కాడిమలతో, కల కలలాడే పుష్పాలనుచూసి ముగ్ధుడనవుతాను ప్రతి రోజూ ఇంటిపెద్ద. ఖర్మ, ఇక్కడికి రాగానే నూనె కారుతున్న తారులాంటి నల్లటి వెంట్రుకలమీద ఆ అందమైన పూవులను చూడవలసి వస్తోంది. ఎంతో అందంగా, సుస్మితంగా కనిపించే ఈ అమ్మా యిలకు పూవులలోని అందాన్ని ఆ విధంగా నాశనం చేయడానికి చేతులెలా వస్తాయో ?"

ఆ మరునాడు ఏ అమ్మాయి కూడ జడలో పూలతో రాలేదు కాసుకు. రాంబాబు మాటలకు విద్యార్థినులపై ఉన్న ప్రభావాన్ని చూచి విద్యార్థు లంతా ఆశ్చర్యపోయారు. కాని వూరికనే పోనిచ్చే తత్వం కాదుగా రాంబాబుది. "ఈ రోజు వూరు లోని పూల దుకాణాల వాళ్ళంతా 'సమ్మె' కట్టు నట్టున్నారు. పాపం అంతా బోడిజడలతో వచ్చారు" అన్నాడు.

గొల్లుమనడం విద్యార్థులవంతు. ఉక్రోషం పట్టలేక ఒక అమ్మాయి వెనుకకు తిరిగి నాలుక బయటపెట్టి వెక్కిరించడం కూడ జరిగింది. ఆ రోజున అది మరింత వినోదాన్ని చేకూర్చింది. క్లాసులోని వాళ్ళకు ఆ విధంగా రాంబాబు క్లాసులో ఉన్న ప్రతిరోజూ ఏదో విషయంపై క్లాసు గొల్లుమనేది, ముఖ్యంగా లెక్చరర్లు వెను కకు తిరిగి బ్లాక్ బోర్డుమీద ఏదైనా వ్రాసే సమయాల్లో. అలవాటు కావడం చేతనో, లేక అటువంటి సంఘటనలు క్రొత్తకాక పోవడం

**వలనో లెక్చరర్లు గట్టిగా మందలించేవారు కారు**

మొదటి సంవత్సరం చివరకు వచ్చేసరికి రాంబాబు కార్య కలాపాలు మా క్లాసు ఒక్క దానికే పరిమితమై ఉండక కాలేజీ అంతకూ విస్తరించాయి. ఎన్నాళ్ళు కష్టపడ్డాడో యేమో, కాలేజీలో చదివే ప్రతి అమ్మాయి పూరి ఏ దిశనుండి వస్తుందో, ఎందరు అమ్మాయిలు సొంత కార్లలో వస్తారో, ఎందరు రిక్షాలలో వస్తారో, ఎందరు నడచి వస్తారో, ఎవరు ముందు వస్తారో, ఎవరు ఆలస్యంగా వస్తారో అన్న విషయాల మీద పరిపూర్ణ సమాచారం సేకరించాడు. రెండవ 'టెరం'లో కాలేజీ టెన్నిస్ క్లబ్‌లో మెంబరయాడు. అందువల్ల ప్రతిరోజు మధ్యాహ్నం పూటల్లో టెన్నిస్ దుస్తులు, అంటే తెల్లషర్ట్, తెల్లపాంట్, తెల్ల కాన్వాస్ షూలతో, చేతిలో టెన్నిస్ రాకెట్‌తో పెద్ద ఛాంపియన్ లాగ వచ్చేవాడు. ఎప్పుడు చూచినా పదిపదిహేను మంది విద్యార్థులు అతని చుట్టూ చేరి అతని ఘనకార్యాలను నోరు తెరచుకుని వినేవారు.

రెండవ సంవత్సరం ప్రారంభమైనా రాంబాబు వైఖరిలో ఎమీ మార్పురాలేదు. అతని ఘన కార్యాలు చాలమంది వింటూనే ఉన్నారు. ఎవరైనా అతని సమీపంలో పాఠాల గురించి చర్చించారంటే వాళ్లకు కాలం మూడిందే. "చూడండోయ్. భావి విశ్వ విద్యాలయ ప్రథములు" అని హేళన చేసేవాడు. అతనిని గూర్చి అందరకు తెలియటం వలన ఎవరూ పట్టించు కొనేవారుకారు. ఎల్లప్పుడు రంగేలీగా ఉండే అతనిని చూచి కొందరు అతనికి చాల 'వ్యసనాలు' అలవడ్డాయని కూడ వదంతి పుట్టించారు. జీవితం అంటే బొత్తిగా తెలియని అమాయక విద్యార్థులు కొందరు అతనిని చూచి నిర్ఘాంత పోయారు చదువుతప్ప మిగతా ప్రపంచం తెలియని విద్యార్థులు అతనిని ఏవగించుకొని ఎలా పాసవుతాడో చూద్దాంగా !" అనుకొనేవారు. అతని అభిమానులుకూడ చాలమంది లేక పోలేదు ధైర్యం లేకగాని లేకపోతే ఆ విధమైన జీవితం గడపాలన్న కాంక్ష గలవారు అనేకులున్నారు.

పబ్లిక్ పరీక్షలు మరి మూడు నెలలున్న వనుకుంటాను, కాలేజీనంతను కలవర పరచినది, రాంబాబు జీవితాన్ని సంపూర్ణంగా మార్చివేసిన సంఘటన జరిగింది, మూడు నాలుగు రోజులు వరుస కాలేజీకి రాలేదు రాంబాబు. అదేమంత అద్భుతమైన విషయం కాదు కాబట్టి ఎవరూ పట్టించుకోలేదు తరువాత వాత ఏదో ఒకరోజున ప్రత్యక్షమై, ఎవరైనా, కారణం అడిగితే ఎవరో ఒక అమ్మాయి తననే విధం పిలిచి పలుకరించిందో చక్కటి కథ సృష్టించి నోరూరేలా చెబుతాడు. ఆ రోజు ఉదయం 10 గంటలకు మొదటి పీరియడ్ కెమిస్ట్రీక్లాసు. పరీక్షలో తప్పకుండా అడిగేటటు వంటి ముఖ్యభాగాలు జరుగుతూండడం వలన అందరూ సరిగా సమయానికి చేరుకోడానికి దూసుకుంటూ వచ్చారు. కెమిస్ట్రీ లెక్చరర్ పాఠాన్ని ప్రారంభించి, తన వక్తృత్వానికి తనే మురిసిపోతూ, ఏదో లోహాన్ని దాని ఖనిజాన్నుండి ఎలా వేరు చేయాలో గంభీరంగా ఉపన్యసించుకొని పోతూన్నారు. కాని విద్యార్థులెవరూ ఆయన పాఠంపైపు దృష్టి మరల్పలేదు. ఆ రోజు స్థానిక దినపత్రిక ప్రతి ఒకటి బెంచీల చాటున చకచక ఒకరి నుండి మరొకరికి చేతులు ఎగారజొచ్చింది కొన్నినిమిషాలలోనే గుసగుసలు హాలంతా వ్యాపించాయి ఆకస్మికంగా కెమిస్ట్రీ లెక్చరర్ తన పాఠాన్ని ఆపేశాడు. వ్యంగ్యంతో కూడిన చిరు నగవును మొహాన ధరించి, రెండవ సంవత్సరం పూర్తవుతున్నా క్లాసులోని వారెవరూ తనకు తెలియనట్టు నటిస్తూ ఈ విధంగా అన్నాడు.

"దిన పత్రికను శ్రద్ధగా పఠిస్తూన్న మహాశయునికి భంగపాటు కలిగిస్తే క్షంతవ్యుడను. రసాయనిక శాస్త్రము పాదరసమువలె చేజిక్కక జర్రున జారే అతి కఠినమైన శాస్త్రము అయినా విశ్వవిద్యాలయాధికారులు నిర్మించిన నియమావళిననుసరించి మీరందరు భావి విద్యాభ్యాసమును కొనసాగించుటకు దీనిలో కూడ ఉత్తీర్ణులు కావలసిన అవసరము కలదు. కాబట్టి ఈ శాస్త్రంపై మీరు చూపవలసిన మక్కువ ఎంతేని కలదని హెచ్చరించుచున్నాను ఏ మహాశయునికైనా అది కఠిన కార్యముగ కన్పడినచో ఆయన నిరభ్యంతరముగ బయటకు వెడలి తన పత్రికా పఠనమును కొనసాగింప వచ్చును."

ఆ సమయంలో పత్రిక చేతిలో ఉన్న విద్యార్థి పాపం, ఉక్కిరి బిక్కిరై పోయి సిగ్గుతో కంది, పోయాడు. గాభరాగా పత్రికను అటూ ఇటూ మడచి జేబులో కుక్కుకోడానికి ప్రయత్నించాడు.


"బహుశా జేబులో యిమిడేంత చిన్నది కాదనుకుంటాను పత్రిక. ఆ మహాశయుడు పత్రికనిటు నా వద్దకు చేరిస్తే సంతోషిస్తాను" అని మరల అన్నాడు లెక్చరర్


అన్ని బెంచీలు దాటి లెక్చరర్ టేబుల్‌ని చేరింది పత్రిక. అప్పటికి ఆ 'మహాశయు' విద్యార్థికి కలిగించిన గాభరాతో సంతృప్తి చెందనట్టు తిరిగి ప్రశ్నించాడు లెక్చరర్.

"ఆ మహాశయునికి అత్యంతాసక్తి కలిగించిన విషయమేదో తెలుసుకో గోరుతున్నాను."

పత్రిక నిచ్చిన 'మహాశయు' విద్యార్థి మారు మాటాడక మేమంతా అంతవరకు ఏ విషయాన్ని చదివామో దానిని చూపించాడు లెక్చరర్ దగ్గరకు వెళ్ళి లెక్చరర్ తనలో తాను ఆ విషయాన్ని చదువుకొంటూండగా మేము శ్రద్ధగా ఆయన ముఖ కవళికలను పరిశీలించాం. చదవడం ముగిసిన పిదప నిశ్శబ్దంగా పత్రికను మడచి ఒకప్రక్కపెట్టి అంగి తన గంభీరోపన్యాసాన్నుపక్రమించా డాయన.

"క్రమశిక్షణకు వ్యతిరేకంగా ప్రవర్తించిన నేరంపై ఒక స్థానిక కాలేజి విద్యార్థి అరెస్టు— వారం రోజులు కారాగారవాస శిక్ష" అన్నది ఆ వార్త శీర్షిక. అప్పటికి 'మూడు రోజుల క్రిందట సైకిలు రిక్షాపై కాలేజీకి వెడుతున్న ఇద్దరు విద్యార్థినులను రాంబాబు అనే కాలేజీ విద్యార్థి మధ్యదారిలో అటకాయించి అల్లరి చేయ ప్రయత్నించాడని, సమీపంలోనున్న పోలీసు కానిస్టేబిల్ అది కనిపెట్టి అతనిని అరెస్టు చేశాడని, బెంచి






## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.



ప్రకాశవంతమైన తెలుపుకి
విక్టోరియా బ్లూ
00B




ఉత్తమమైన
అల్ట్రా మెరిన్
బ్లూ

వెస్టు జర్మనీవారి సహాయముతో
ఇండియాలో తయారుచేయువారు

అల్ట్రామెరిన్ అండ్ పిగ్మెంట్సు
లిమిటెడ్
(అంబత్తూర్ - మద్రాసు సమీపము)

మద్రాసు, ఆంధ్రా, కేరళాకి ఏజంట్సు;
ఎన్. రమనలాల్ బ్రదర్సు, 416, మింట్ స్ట్రీటు, మద్రాసు-1.


## వక్రగతులు

మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచ... ...ం రోజులు కారాగారవాస శిక్ష విధింపబడిందని, జుల్మానాతో నేరం తప్పిపోడానికి నిందితుని తరఫు వకీలు చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమయాయని, మిగతా విద్యార్థులు అటువంటి నేరాలు చేయకుండ ఉండడానికి ఆ శిక్ష ఒక గుణపాఠంగా ఉంటుందని బెంచి మేజిస్ట్రేట్ వ్యాఖ్యానించాడని ఆ వార్త సారాంశం (బెంచి మేజిస్ట్రేట్‌కు ఆరుగురు కుమార్తెలని తరువాత తెలిసింది లెండి !)

ఆ సంఘటన రాంబాబు జీవిత క్రమాన్ని పూర్తిగ మార్చివేసినది. కారాగారం నుండి విడులయిన వేరుగా ప్రిన్సిపాల్ వద్దకు పోయి క్షమాభిక్ష వేడుకున్నాడు. అప్పటినుండి క్రమంతప్పక ప్రతి క్లాసుకు హాజరయ్యాడు. అందరను ఆశ్చర్యంలో ముంచెత్తిన విషయం అతని ప్రవర్తలో వచ్చిన మార్పుకాదు, పరీక్షా ఫలితాలు తెలిసిన రోజున అతను ప్రథమ తరగతిలో ఉత్తీర్ణుడు కావడం. ఎందరి మొహాలో వెలవెల పోయాయి. పెద్ద ఎక్కువ మార్కులతో క్లాసు సంపాదించకపోయినా స్వతహాగా తెలివైన వాడయినందుకు సంతోషించాను. అటు పిమ్మట నేను ఇంజనీరింగుకు వెళ్ళాను. తిరిగి రాంబాబును చూడడం అదే ప్రథమం.

తెరమీద సినిమా చిత్రాలలాగ అప్పటి సంఘటనలు స్మృతి పథంలో గిర్రున తిరిగాయి.

"మిమ్మల్నీవిధంగా కలుసుకోవడం చాల సంతోషంగా ఉంది. ఏం చేస్తున్నారిక్కడ ? అప్పటి మీ వేషభాషలకు ఇప్పటి మీరూపానికి సమన్వయం కలిగించాలంటే చాల పెద్ద సమాధానమే అవసరమయేలా తోస్తోంది. అసలు నేను ఇక్కడకు వచ్చి రోజైనా గడవలేదు. వచ్చిన వాడిని నేనేనని ఎలా తెలుసుకో గలిగారు ?" ఆశ్చర్యంగా ఉంది." అన్నాను నేను.

"మీ అమూల్యమైన సమయాన్ని ఇప్పుడు వృధా పరచడం నాకిష్టంలేదు. మీరన్నట్లుగా అప్పటి రాంబాబుకు ఇప్పటి రాంబాబుకు సమన్వయ పరచడానికి కథనం చాల ఉంది. ఈ 'ప్రాజెక్ట్'కు మీరు నియమింప బడ్డట్లు ముందుగానే తెలిసింది. మీకు తెలియకుండానే మీ అభిమానులలో నేనొకడిని. అందుకే ఓసారి చూసి పోదామని వచ్చాను."

"నా ఉద్యోగ ధర్మాన్ని జ్ఞప్తికి తెచ్చినందుకు చాలథాంక్స్. చిన్నతనాన నాతో చదివిన విద్యార్థులంతా ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో, ఏ విధమైన జీవితాలను గడుపుతున్నారో అన్న ఆలోచనలు అప్పుడప్పుడు వస్తుంటాయి. ఇంటర్మీడియట్ ఒక పెద్ద కూడలి. స్థానికంగా ఉండే పాఠశాలల నుండే కాక చుట్టు ప్రక్కల నుండి కూడ అనేకులు కాలేజీ చదువుకు వస్తారు. ఇంటరు కాగానే పలుమార్గాలు కనిపిస్తాయి భావిలోకి నడవడానికి. ఒక్కొక్కమార్గము ఒక్కొక్కవిధంగా వ్యక్తి జీవితాన్ని మలుస్తుంది. నేను తీసుకున్న మార్గాన్ని కాక, మిగతా మార్గాలలో నడచినవారి జీవితాలు నన్నెప్పుడూ ఆకర్షిస్తాయి. నాకు అవకాశంలేని అద్భుతాలేవో వారి అనుభవాని కొచ్చుంటాయని భావిస్తుంటాను. ఇంతకూ

మీరిక్కడ చేస్తున్న ఉద్యోగమేమిటో చెప్పారుకారు. కారు.''

''బడి పంతులు. బ్రతుకలేక కాదులెండి. మోజుపడే ! సరే, మీకు అభ్యంతరం లేకపోతే సాయంత్రం మళ్ళీ ఇక్కడకు వస్తాను. ఇద్దరం కలసి మా ఇంటికి వెడదాం. మీరు ఆనకట్ట నిర్మాణింపబోయే స్థలం కూడ అక్కడకు దగ్గరే.''

''అలాగే నాకేమీ అభ్యంతరంలేదు. మీచరిత్ర వినాలని చాల కుతూహలంగా కూడ ఉంది.''

''సంతోషం. సాయంత్రం కలుస్తా. నమస్తే.''

పదిహేనేళ్ళ క్రితం పరిచయమున్న ముఖాన్ని అప్పుడు చూస్తే క్రితం జన్మలోని ఆత్మీయుణ్ణెవరినో ఈ జన్మలో కలసినట్లుయింది.

అయిదు కొట్టిన అనంతరం సాయంత్రం మళ్ళీ వచ్చాడు రాంబాబు. అప్పటికి ఆ రోజుకు ముగియవలసిన పనులన్నీ పూర్తయాయి. ఆనకట్ట వెలియవలసిన స్థలం నైసర్గిక స్వరూపాన్నంతా పటాల సహాయంతో మనోఫలకంపై చిత్రించుకున్నాను. మరునాడు స్వయంగా వెళ్ళి పరిశీలించడానికి నిర్ణయమైంది.

బయటకు వెళ్ళే ప్రయత్నాన్ని చూసి 'జీప్'ను ఆఫీసు ముందుకు తీసుకొచ్చి నిలిపాడు డ్రైవరు. తాత్కాలిక నివాసార్థం ఒంటి ఇటుక గోడలతోను, 'ఏస్బెస్టస్' రేకులతోను కట్టిన ఇళ్ళు అవి. ఆఫీసు పనిచేస్తున్న సిబ్బందివి కలసి ఓ అరడజను ఇళ్ళు మాత్రమే ఉంటాయి. ఆనకట్ట నిర్మాణం ప్రారంభమైతే ఇంకా చాల ఇళ్ళు లేచి అదే ఒక గ్రామంగా కనిపిస్తుంది.

రాంబాబు ఇల్లు ఆ ప్రదేశానికి ఏ మాత్రం దూరం ఉంటుందో అడిగాను.

''మూడు ఫర్లాంగులకంటె ఎక్కువ ఉండదు. మహా అయితే అరమైలు''

''అయితే నడచే పోదాం. నాకు నడక అలవాటే'' అన్నాను రాంబాబు వాలకం చూసి కాయకష్టం చేయడం అతనికి అలవాటేనని గ్రహించి.

''పోనీ తిరిగి రావడానికి జీప్‌ను తీసుకు రమ్మంటారా ?'' అని ప్రశ్నించాడు డ్రైవరు.

''తిరిగి వచ్చేటప్పటికి టైమెంతవుతుందని?'' రాంబాబు వైపు చూసి అడిగాను.

''ఈ రాత్రి భోజనం అక్కడే ఏర్పాటు చేయిస్తున్నాను. పది దాటుతుందేమో''

''అబ్బే, అటువంటివేమీవద్దు. ఇక్కడ మా 'స్టాఫ్' అంతా నాకోసం ఎదురు చూస్తుంటారు.''

''క్షమించాలి. ఇటువంటి గ్రామంలో మీ ప్రాణ స్నేహితుడే ఒకడుంటే, మీరు ఎంత పెద్ద ప్రభుత్వోద్యోగి అయినా, మీ సంరక్షణ భారమంతా తనే వహించేవాడు. మీరు కూడ అభ్యంతర పరచేవారు కారు. నేనా స్థానంలో లేనన్నదే నా విచారం.''

మారు మాటాడలేకపోయాను. నాకు తెలియకుండానే ఏదో అనిర్వచనీయమైన అతని ప్రభావానికి లోనవుతున్నట్టయింది.

''సరే అయితే మీ ఇల్లెక్కడో డ్రైవరుకు చెప్పండి'' అన్నాను.

గోడకు తగిలించిన ఆ ప్రాంతం తాలూకు పటంమీద అరమైలు దెబ్బై అడుగులు ఎత్తుండే ఒక గుట్టను చూపిస్తూ 'దానిపైనే' అని చెప్పాడు రాంబాబు. మేమున్న ప్రదేశం నుండి యేరు వెంబడే యేరు కభిముఖంగా మూడు ఫర్లాంగులు నడిస్తే అక్కడకు చేరుకుంటాం.

''అవునవును. ఆ ఇల్లు నాకెరికే. సర్వే పని మీద చాల మార్లు అటెడుతుండే వాళ్ళం. అదితప్ప మరొక ఇల్లులేదు ఆ చుట్టుపట్ల. అందరూ దానిని ఏదో కుటీరం అంటారు. ఆనకట్ట పని పూర్తయితే దానికి బోలెడు అందం వస్తుందని అయ్యగార్లంతా అనుకుంటుంటారు. తొమ్మిది దాటిన తరువాత అక్కడి కొచ్చేస్తాను లెండి బాబూ'' అన్నాడు డ్రైవరు.

రెండుమూడు నిమిషాలు నడిచేసరికి యేటి వారన పోయే కాలిబాటన పడ్డాం. దానిప్రక్కనే కొన్ని నెలలుగా జీప్‌లూ, ఎడ్లబళ్ళూ నడవడం వల్ల గడ్డి నలిగిపోయి, మన్ను బయటపడి ఒక గతుకుల రోడ్డు తయారయింది. పశ్చిమానికి దిగిపోయే సూర్యుడు మేము నడచిపోతున్న దిక్కుగా మా కాళ్ళ దగ్గర నుండి మా పొడవుకు రెట్టింపు నీడను నేలపై ప్రసరింప చేస్తున్నాడు. వర్ష ఋతువు గడచి కొన్నిమాసాలవడం వలన నీరంతా ఇంకిపోయి ఎర్రటి ఇసుక బయట పడింది. అక్కడక్కడ చాకలాళ్ళు బట్టలు ఉతకడానికి, దగ్గరలో నున్న ప్రజల నీటి వాడకానికి యేటిలోనే త్రవ్వబడ్డ బావులు కనిపిస్తున్నాయి.

మవునాన్ని ఛేదిస్తూ ''ఎప్పుడూ పలుకరించుకోక పోయినా నేనంటే మీకింత అభిమానం కలుగడం వింతగా ఉంది.'' అని నేనే మొదలు పెట్టాను.

''అదే నేనూ చెబుతామనుకుంటున్నాను. ఎక్కడ ప్రారంభించాలో తెలియలేదు. ఆ రోజులన్నీ మీకు జ్ఞాపకానికొచ్చాయని భావిస్తాను. ఫైనలియర్‌లో 'ఆ సంఘటన' జరిగిన తరువాత మిగతా బుద్ధిమంతుళ్ళలాగే నేను కూడా ఏ క్లాసూ విడవకుండా హాజరయేవాడిని జ్ఞాపకముందా ?'' అనడిగాడు రాంబాబు.

''అప్పటి సంగతులన్నీ నిన్న జరిగినంత పచ్చిగా మనసులో కొచ్చాయి. ఆ విషయంలో సంశయపడ నవసరంలేదు. కానివ్వచ్చు'' అన్నాను నేను.

రాంబాబు ప్రారంభించాడు.

''ఆ సంఘటన జరిగే టప్పటికి కళ్ళు బైర్లు కమ్మేయని చెప్పాలి. ఆ 'వారం రోజులు' పశ్చాత్తాపం నన్ను దగ్ధం కావించింది. నిశితమైన ఆత్మ విమర్శకు గురయ్యాను. ఎవరో చురకలు వేసి నేను నడుస్తున్నది సరైన మార్గం కాదని చెప్పినట్టయింది. నా చుట్టూ కొన్ని గోడలు నిర్మించుకొని ఒక రకపు ప్రపంచంలో గడిపానంతవరకు. మిగతా వ్యక్తులలో ఒకడిని కావాలంటే నా జీవన విధానం ద్వారా నేను కోల్పోయినంతదంతా ఇతరులలో వెదికి గ్రహించాలని తలచాను. అప్పటి నుండి పాఠాలు వినడంతోపాటు తోటి విద్యార్థులను విమర్శనాత్మకంగా పరిశీలించడం కూడ నా జీవన క్రమంలో ఒకటైంది.''


(సశేషం)★





ఉత్తమ చికిత్స

ఏ కారణాలచేత నైనా ధాతునష్టం చెంది, దాంపత్య సౌఖ్యంఅనుభవించ లేనివారు వెంటనే 15 నయా పైసల స్టాంపుతో సంప్రదించండి.

డా॥ ఎ. పూర్ణచంద్రరావు,
N.D.F.N.F.U.(Ceylon సెక్సు స్పెషలిస్టు.
నాగేశ్వరరావు పంతులు రోడ్డు,
పూర్ణా పిక్చర్సువద్ద
గాంధీనగరం : : విజయవాడ-3.





# వక్రగతులు

## డి.వి.రావు

(గత సంచిక తరువాయి)

"అనేక తెగలుగా కనిపించారు విద్యార్థులు నా కంటికి. కేవలం తమ పెద్దల ఆనందం కోసమే చదివేవారూ. నా పూర్వపు ఛాయలను కలిగి కాలేజీ జీవితంలోని 'మజా' అనుభవిస్తున్నామని భ్రమించే వారూ. లెక్చరర్లు చెప్పేవి సరిగా తలకెక్కక భవిష్యత్తేమవుతుందోనన్న గాభరాతో ఘడియ ఘడియకు తెలియనివి చెప్పించుకోడానికి లెక్చరర్ల వద్దకు, తెలివైన వారనిపించుకొనే విద్యార్థుల వద్దకు పరుగులెత్తి నానా హైరాన పడేవారూ. 'నేను ఫలానా పబ్లికేషన్‌లో ముఖ్య వ్యాసాలు కంఠపాఠం చేశానండీ, మరొక దానిలో అయిదు వందల ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేశాను. క్లాసు వస్తుందంటారా'' అని సీనియర్ విద్యార్థులను అడిగేవారు— ఇలా ఎన్నోరకాలుగా ఉండేవారు.

''వీరందరికంటె విచిత్రమైన తెగకు చెందిన మరి కొందరుండేవారు. వారు 'అతి తెలివిమంతులు' లెక్చరర్ల మేధాశక్తిని మెరిపెట్టడం వారి ధ్యేయం. పుస్తకాలలో ఏ మూలల నుండో వెదికి తీసి 'మాష్టరూ! వారం రోజుల నుండి కుస్తీ పడుతున్నా ఈ లెక్క తెగడంలేదండీ. పరీక్షలో వస్తుందేమోనని భయంగా ఉంది. కాస్త చేసి పెడితే ధైర్యం వస్తుంది' అంటూ ఏవో లెక్కలు ఇచ్చేవారు అంతే! ఆ రోజు పీరియడ్‌లో జరిగేదిసున్న. పాపం. లెక్చరర్లు పీరియడ్ అంతా దాన్ని సాధించడానికి తంటాలు పడేవారు. తెలివైన వారైతే ప్రారంభించకుండానే తరువాత తమ గదికి రమ్మనో, ఆలోచించి మరుసటి పీరియడ్‌లో చెబుతామనో తప్పించుకొనేవారు. అయితే ఎవరెవరైతే ఆ లెక్కలు ఇచ్చేవారో వారే పీరియడ్ ముగిసే సమయంలో లేక తరువాత పీరియడ్‌లోనో 'చూడండి, ఈ విధంగా చేస్తే ఆన్సరు వస్తోందిగాని, పద్ధతి సరియైనదో కాదో అని అనుమానం అంటూ తమ నోట్‌బుక్ చూపేవారు. వాళ్లను ప్రశంసించక తప్పేది కాదు లెక్చరర్లకు.

''ఆ విధంగా లెక్చరర్ల తెలివి తేటలతో చెలగాటా లాడడం ద్వారా వారికి ఒరిగేదేమిటో తెలియదు. కాలం వృధా అయేది. లెక్చరర్లయిన పాపానికి అన్ని పుస్తకాలలోను ఇచ్చే వేలాది సమస్యలను సాధించి ఎవరైనా అడుగుతారని ముక్కున పెట్టుకొని ఉండడం ఏ లెక్చరరుకు సాధ్యంకాని పని. క్రింది తరగతి అవడం వలన క్రొత్తగా ఉద్యోగంలో ప్రవేశించిన వారిని మన క్లాసుకు వేసేవారేమో, ఇటువంటి బాణాల తాకిడికి తట్టుకోలేక పోయేవారు. పాపం వారిని చూస్తే జాలి కలిగేది.

''తీరా ఫలితాలు తెలిసిన తరువాత క్లాసులో తమ అతి తెలివిని ప్రదర్శించిన ప్రబుద్ధులంతా 'రేంక్'లతో వెలిగిపోతారేమో అనుకుంటే ఎటు చెదరిపోయారో ఎక్కడా కనిపించలేదు. కొందరివి నంబర్లు కూడ కనిపించకుండా పోయాయి. అటువంటి వారిని చూచి నవ్వుకోవలసి వచ్చింది.''

కొంచెం ఆగాడు రాంబాబు అప్పటి క్లాసులు నాకళ్లముందు ప్రత్యక్షమయ్యాయి. రాంబాబు వర్ణించి చెప్పిన దృశ్యాలను తిలకించిన ప్రేక్షకులలో నేనూ ఒకడిని. కొందరు విద్యార్థుల తత్వాలను చూచి నేనూ చికాకు పడేవాడిని.

''తన ఉనికి కూడా తెలియకుండా క్లాసుకు వస్తూ పోయే విద్యార్థి ఒకడు కాలేజీ అంతకు ప్రథముడిగా ఉత్తీర్ణుడయ్యాడు. అతనే మీరు.''

ఉక్కిరి బిక్కిరయాను.

"అదేముంది! మిగిలిన వారంతా పరీక్షలు సరిగా రాయక ఆ స్థానాన్ని నాకు అంటగట్టారు. దానిలో ప్రత్యేకించి నా గొప్పతనం లేదు.'' అన్నాను నేను ఏమనాలో తెలియక.

"నేనూ సరిగా ఆ సమాధానాన్నే వూహించాను. మీ దగ్గరనుండి. ఆ విధంగా ఆకర్షించారు నన్ను మీరు. అప్పటి నుండి మీ పురోగతిని గమనిస్తూ వచ్చాను. చకచక భవిష్యత్తులోకి నడిచారు నేను వూహించినది. కాంక్షించినది అదే. ఈ 'ప్రాజెక్టు'కు అధికారిగా నియమింప బడినట్లు ముందుగానే తెలిసింది. ఆత్మీయుణ్ని యుగాల తరువాత కలుసు కుంటున్న అనుభూతి కలిగింది. అందుకనే మీరు నన్ను గుర్తుపట్టలేక పోయారని తెలిసేసరికి కోపం పట్టలేక పోయాను. నానా మాటలు అని నా క్రోధాన్ని వెళ్ళగక్కాను. ఆ మాటలు తలచుకొంటే ఇప్పుడు నవ్వు వస్తోంది.''

ఆనకట్ట నిర్మాణానికి బాగా అనువుగా ఉన్న స్థలం సమీపాని కొచ్చింది. మేము నడుస్తున్న దిక్కుకు కుడివైపు రాంబాబు కుటీరం ఉన్న గుట్ట ఉంది. ఎడమ దిక్కుగా దానికి రెండు ఫర్లాంగుల దూరంలో చిన్న పర్వతశ్రేణి దూరాన ఉన్న కొండలలో కలుస్తోంది. నేను అటు చూడడం గమనించి రాంబాబు అన్నాడు.

"మీ ఆనకట్ట కట్టడానికి ఇది శ్రేష్ఠమైన స్థలం. భూమాత ఇక్కడ తనకు తాను నిర్మించుకున్న రూపాన్ని సహాయంగా తీసుకొని దూరాన ఉన్న ఆ పర్వతశ్రేణిని ఈ గుట్టను కలుపుతూ ఆనకట్ట కట్టారంటే దానికి వెనుకవైపు పళ్లెం లాగ చుట్టూరా గట్టుతో ఒక లోయలా ఏర్పడుతుంది. వర్షఋతువులో వృధాగా ప్రవహించే నీటిని అందులో నిలవచేసి అవసర సమయంలో వ్యవసాయానికి వాడవచ్చు''

అతని సాంకేతిక పరిజ్ఞానానికి విస్తుపోయాము.

అంతలో దూరంనుండి 'నాన్నారు, నాన్నారు' అని అరుస్తూ అప్పుడే విచ్చిన పువ్వుల్లా మురిసిపోతూ ఇంచుమించు ఏడు సంవత్సరాల అబ్బాయి, అయిదేళ్ల అమ్మాయి పరుగెత్తివచ్చి రాంబాబును చుట్టేశారు. ఇద్దరికీ చెరికొక చేయిని అందిస్తూ.

"పిల్లిద్దరూ మా కుటీరానికి మణిదీపాలు, వాసు, రేఖ.'' అన్నాడు రాంబాబు.

''ఎవరు నాన్నారూ?'' అనడిగారు చిలుక పలుకులతో ఇద్దరూ.

''మామయ్య. మన ఇంటిముందు పెద్ద చెరువును తయారు చేస్తారు ఆయన. రోజా

మనం పడవలతో షికారు పోవచ్చు" రాంబాబు సమాధానం చెప్పాడు.

"నమస్తే మామయ్యగారూ" అన్నారు పిల్లలిద్దరూ చిన్నారి చేతులను జోడిస్తూ. ఇద్దరి భుజాలను అరచేతితో నిమురుతూ అన్నాను.

"బడికి వెళ్ళి బాగా చదువుకుంటున్నారా ?"

ఒకేసారి ఇద్దరూ అన్నారు,

"బడిలేదుగా ! అమ్మే మాష్టారు. నాన్నారు పెద్ద మాష్టారు."

రాంబాబులో అనంతమైన పరిణామం కలిగిందని గ్రహించాను.

"మామయ్యగారూ. ఇక్కడ నీళ్ళు లేవుగా పెద్ద చెరువులో కట్టిస్తే అందులోకి నీళ్ళెలా వస్తాయి ?" వాసు అడిగాడు.

రాంబాబే సమాధానం చెప్పాడు.

"నాన్నాలూ, ఆ చెరువులో నేను కాగితపు పడవలు వేసి ఆడుకుంటాను" అంది రేఖ కళ్ళను తిప్పుతూ.

"షికారుకు పడవలెలా వస్తాయి ?" వాసు ప్రశ్న.

"కట్టిస్తాను." రాంబాబు.

"ఇక్కడ ఏవీ లేవుగా. ఎలా కడతారు ?"

"అన్నీ వస్తాయి. ఇక్కడ మంచి వూరు తయారవుతుంది."

"నేను ఈదడం నేర్చుకుంటాను నాన్నారూ"

"అలాగే."

"ఆ చెరువులో మొసళ్ళుంటాయా నాన్నాలూ?" విప్పారిన నేత్రాలతో మొఖం పైకెత్తి అడిగింది రేఖ.

"ఉండవు."

"ఏంపాపా భయమానీకు మొసళ్ళంటే ?" నేనడిగాను.

"కాదండీ. మరేమో మొసలి చాల చెడ్డ జంతువు. కోతిని మోసం చేసింది మొసలి—కోతి కథలో."

"నువ్వెప్పుడైనా మొసలిని చూశావా పాపా ?"

"లేదండీ. నేను ఇంకొంచెం పెద్ద దాన్నయిన తరవాత నాన్నాలు జూకి తీసుకెళ్ళి చూపిస్తారట"

"పోనీ కోతిని చూశావా ?"

"ఓ, బోలెడు సార్లు. మా ఇంటికి అప్పుడప్పుడు వస్తుంటాయి."

కొంచెం ఆగి మళ్ళీ అంది రేఖ.

మామయ్యగారూ, మరేమో అమ్మ అంటుంది గదా, మనిషీ కోతీ ఒకటేనట. తప్పుకదండీ. మనిషికి తోకలేదుగా ?"

నవ్వుతూ బుగ్గలు నిమిరి "పెద్ద దానివయ్యాక తెలుసుకోరాదూగానిలే" అన్నాను.

విసుగు తెచ్చుకోకుండ పసిపిల్లల ప్రశ్నలకు ఓపికతో సరియైన సమాధానాలు చెప్పడాన్ని మించిన సుశిక్షణలేదు. అయితే అలా చెప్పకలిగే తల్లిదండ్రులే అరుదు. బిడ్డలు తల్లిదండ్రుల సంస్కృతికి ప్రతిబింబాలు. వాసు, రేఖలు అటువంటి అరుదైన తల్లిదండ్రుల బిడ్డలే ననిపించారు. రాంబాబు గత చరిత్ర తెలుసుకోవాలన్న ఉత్కంఠ మరింత అధికమయింది.

అప్పటికి రాంబాబు కుటీరానికి చేరుకున్నాం. అక్కడక్కడ గులకరాళ్ళు పైబడి పచ్చటి గడ్డితో నిండిన చిన్న గుట్ట అద్దిపైనుండి దగ్గరలో మాలపల్లె తాటాకు గుడిసెలు కనిపిస్తున్నాయి.

సుమారు పావు ఎకరం స్థలంలో చూడ ముచ్చటగా నిర్మింపబడింది రాంబాబు కుటీరం. చుట్టూ వెదురు బద్దలతో కట్టబడిన కంచె. వెనువెంటనే రెండు అడుగుల వెడల్పు పన్నటి రెమ్మలతో దట్టంగా పెరిగిన ఏవో మొక్కలు పచ్చటి ప్రహరీ గోడను కల్పించాయి. పెన వేసుకున్న లతలతో ద్వారం ఆకారంలో నిర్మింపబడిన మల్లె పందిరి ఆహ్వానిస్తూ మా ముందు నిలచింది. పరిసరాల వర్ణంలో కలసిపోతూ ఆకుపచ్చరంగు వేయబడిన వెదురు బొంగుల గేటును తీసుకొని వాసూ, రేఖా లోనికి పరుగెత్తారు. గేటువద్ద నుండి సుమారు నలభై అడుగుల దూరంలో పూర్వపు గురుకుల వాసాలను జ్ఞప్తికి తెస్తూ రెల్లుగడ్డి కప్పుతోనున్న కుటీరం కానవచ్చింది. అక్కడకు చేరుకొనే బాటకిరుప్రక్కలా అరటి చెట్లు పహరా సిపాయీలలా నిలిచాయి. మిగిలిన స్థలం చదరంగం గడులలా విభజింపబడి గులాబీలు, మందారాలతో నిండి ఉంది.

"సరోజా, అతిథులొచ్చారు." అని కేక పెట్టాడు రాంబాబు ఇంట్లో ప్రవేశించినదే తడవుగా.

బయటకు పర్ణశాలలా కనిపించినా లోన నేలంతా రంగుల సిమెంటుతో నున్నగా గచ్చుచేయబడి ఉంది. పై దూలాలు కనిపించకుండా చెక్కలతో సీలింగు. గోడలకు ప్రకృతి వర్ణ చిత్రాలు తగిలించి ఉన్నాయి. లావుపాటి జొన్న కంకులు నవారు పట్టెలతో కూర్చోడానికి వీలుగా కుర్చీలలా కట్టబడి ఉన్నాయి. రాంబాబు మాటలు మొదలుపెట్టాడు.

"ఈ ప్రదేశం నన్ను ఆకర్షించడానికి ముఖ్య కారణం ఇక్కడొక బావి కనిపించడం ఈ ఎత్తయిన ప్రదేశంలో, రాళ్ళలో ఈ బావి ఎప్పుడు ఎవరిచేత త్రవ్వబడిందో తెలియదు. అంతకు మించిన అద్భుతం అందులో జలపడడం. ఏదో అంతర్ ప్రవాహం సరిగా ఈ స్థలంగుండా పోతూండి ఉండాలి. ఇంటి నిర్మాణానికమువుగా ఈ ప్రదేశం కూడ చదునుగానే ఉండడంవల్ల ఇక్కడకు చేరాను. ఇక్కడ మాకొచ్చిన లోటొకటే. అది ఎలక్ట్రిసిటీ. నావేషం చూసి విజ్ఞానం ప్రసాదించే సౌకర్యాలంటే గౌరవం లేదనుకోబోకండి. ఈ గ్రామానికి విద్యుచ్ఛక్తి వచ్చినా నేను వూరికి కొద్దిగా దూరంగా ఉన్నానని ఈ ఇంటికి వేయడం నిరాకరింప బడింది. మీరు ఇక్కడ 'డామ్' కట్టడంతో ఆ లోటుకూడా తీరుతుందని ఆశగా ఉంది."


కొంగుతో భుజాలను నిండుగా కప్పుకొని నుదుట పెద్ద కుంకుమబొట్టుతో పాతికేళ్ళు పైబడ్డ స్త్రీ 'ట్రే'ను రెండు చేతులతోను పట్టుకొని మేమున్నగదిలో ప్రవేశించింది. చీర కుచ్చెళ్ళను చెరొకవైపు పట్టుకొని వాసు, రేఖ వెంట వచ్చారు.

"మా శ్రీమతి, సరోజ" పరిచయం చేశాడు రాంబాబు.

ట్రేను కుర్చీల మధ్యగా ఉన్న బల్లపై ఉంచి నమస్కారం చేసింది. ఆవిడ. ప్రతి నమస్కారం చేసాను. మూడు పెద్ద గ్లాసులూ, రెండు చిన్న గ్లాసులూ నారింజ రసంతో నింపబడి ఉన్నాయి ట్రేలో.

"సరోజా, ఈయనెవరో తెలుసా ? నాలాగే

30 వ పేజీ చూడండి






## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.

ఇండియాలో మొదటిది. 50 సెకండ్లలో 50 షాట్లు. సరి కొత్త మోడల్. యు.ఎస్.ఎ. 50 షాట్ల దృఢమైన పిస్టలు. రిజిస్టర్డు.




ఆటల పోటీలు, డ్రామాలు, ఫిలిం స్టుడియోలకు మిక్కిలి ఉపయోగకరమైనది. తేలికైనది బ్యాంకు ఉద్యోగులు, ట్రక్ డ్రైవర్లు పాకెట్లలో తీసుకొని వెళ్ళుటకు అనువైనది. ఆత్మరక్షణకు ఉత్తమ సాధనం.

| మాడల్ | షాట్లు | ధర |
|---|---|---|
| యు. ఎస్. ఎ. | 50 | రు. 25/- |
| వస్సా (VASSA) | 50 | రు. 20/- |

50 కాట్రిజీలు ఉచితం. అదనపు కాట్రిజీలు 100 కి రు. 5/- తోలు కేసు రు. 15/- పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం. ఇంగ్లీషు/హిందీలో మాత్రమే ఉత్తరములు వ్రాయవలెను.

VASSA WATCH CO., 163, (AS), Bhuleshwar, Bombay-2.

The Advtg. Agency



ఉత్సాహానికి హుషారుకు కారణం!

రాగోలైన్




ఈ పుష్టికరమైన ఆహార పానీయమును మీరుకూడా పుచ్చుకొని యెల్లప్పుడు ఉత్సాహంగా వుండండి!!

ఫైన్ కెమికల్ వర్క్స్,
పి. బి. 71, మైసూరు-4

GP

# వక్రగతులు

27 వ పేజీ తరువాయి

జీవితం తీసుకొని దేశసేవ చేసే వ్యక్తులలో ఒకరు. నేను భావి భారత పౌరులను తయారు చేస్తుంటే, ఆయన బీడునేలల్ని సస్యశ్యామలం చేసి దేశాన్ని సుభిక్షం చేసే పథకాల నిర్మాణానికి ఆధిపత్యం వహిస్తున్నారు.

పూర్వపు అతిశయోక్తులు ఇంకా అలాగే ఉన్నాయి. అందరూ గ్లాసుల్లోని రసం త్రాగాం. చిన్న గ్లాసులు వాసు, రేఖలు తీసుకున్నారు. ఒక కుర్చీలో సరోజ ఒదిగి కూర్చుంది. రాంబాబే ఏవో మాటలు కానిచ్చాడు. కొంతసేపు ముచ్చటల అనంతరం బయటపడ్డాం.

రాంబాబు కుటీరం ఉన్న గుట్టకు అవల వైపు అంతా ఎగుడుదిగుడు నేల. గ్రామంలోని పాలెవాళ్ళు పశువులను తోలుకొచ్చి పచ్చికతో నిండిన ఆ స్థలంలో మేపుతుంటారు. అటు నడుస్తుండగా గ్రామానికి తిరిగి పోతూన్న పశువుల మంద ఎదురైంది మాకు.

"దండాలండి బాబయ్యా." అన్నాడు రాంబాబును చూచి పశుల కాపర్లు.

"చదువుకోతగిన వయసులో ఉన్న కుర్రాళ్ళనందరను, స్వయంగా వెళ్ళి, నచ్చచెప్పి, స్కూలులో చేర్పించానని మాలపల్లిలో వాళ్ళందరుకు నేనంటే చాల అభిమానం మా కుటీరానికి దగ్గరగా తోడుగా ఉన్నది ఈ పల్లె జనులే. వూరికి దూరంగ్గా అనేక సదుపాయాలు సరిగా లేక ఒంటరిగా ఉన్న మాకు చీకూ చింతా లేక గడిచి పోతోందంటే వాళ్ళ సహాయమే కారణం" అన్నాడురాంబాబు వాళ్ళు దూరం కాగానే.

సూర్యుడు పూర్తిగా క్రిందికి దిగిపోయి పశ్చిమాన ఆకాశం అరుణవర్ణం దాల్చింది. దూరాన కొండలలో ప్రారంభమైన యేటి చారలు మెలికలు తిరిగిన కొండ చిలువలా కనిపిస్తున్నాయి. సుమారు అరమైలు నడచి పచ్చికలో కూలబడ్డాం. రాంబాబు తన పూర్వ గాథను ప్రారంభించాడు.

తల్లిదండ్రులకు లేకలేక కలిగిన ఏకైక సంతానం రాంబాబు. తత్కారణంగా బాల్యం నుండి లోటనేది ఎరుగక అతిగారాబంగా పెరిగాడు. తండ్రి కొన్నాళ్ళపాటు మునిసిపల్ హాస్పిటల్‌లో పనిచేసి తరువాత స్వంత ప్రాక్టీసు పెట్టిన ఎల్. ఎమ్. పి. డాక్టరు. జమీందారు ఫాయిదాలో నడువగలిగే పాటి సంపాదన లేకపోయినా నలుగురిలో ఉన్నవారిలా కనబడడానికి తగిన రాబడి ఉండేది. తల్లి దండ్రుల గారాబు పెంపులో ఆదినుండివిద్యయొక్క ధ్యేయం ఏమిటో ఎరుగలేక పోయాడు. రాంబాబు. హైస్కూలు విద్యాభ్యాసం గడచి కాలేజీలో చేరడం ఏదో పండగ చేసుకోవడం అయింది. రాంబాబుకు. యువనారంభంలో అదే స్థితిలో నున్న ఆడపిల్లలను చూసినపుడు మనసులో కలిగే అవ్యక్తానుభూతులు. తన్ని విద్యార్థినులవైపు ఆకర్షింప చేశాయి. అయితే ఆ అనుభూతుల అర్థాలు తెలుసుకోలేని పరిణతి చెందని వయసదే. స్వంత ఇంట్లో సోదరి ప్రేమ అంటే ఏమిటో ఎరుగని హృదయం

రంగురంగుల చీరల రెపరెపలతో తమకు దూరం దూరంగా, గుంపులుగుంపులుగా నడయాడే విద్యార్థినులను చూస్తే వింతగా కనిపించి ఏవైనా చిలిపి పనులు చేసి వాళ్ళను నవ్వించాలనిపించేది. తనకు మద్దతు నిచ్చే విద్యార్థులు ఇంకా కొందరు కలియగా వాళ్ళకు నాయకుడే అయ్యాడు.

ఇంటరు చివరలో జరిగిన సంఘటన రాంబాబు గిరగిరా తిప్పి ఓ కొత్తబాట కెదురుగా ఆపింది. ఆ బాటను పడగానే జీవితం మరో రంగు దాల్చింది. తన జీవితానికి ధ్యేయం ఏమిటో ఎప్పుడు ఆలోచన జరుగనందున చేతికి అందుబాటులో నున్న బి. ఎ.లో చేరాడు, ఇంటరు కాగానే. బి. ఎ.లో కూడ జీవితం ఓ మార్గాన పడి నడవడం తప్ప ఆ ధ్యేయం ఏమిటో అస్పష్టంగానే ఉండిపోయింది. ఓ అమ్మాయి తన జీవితంలో ప్రవేశించి తను బి. ఎ. పాసయినప్పుడు 'ఐ. ఎ. ఎస్.' అని చెప్పేవరకు.

ఇంటరు చివరిలో అలవడ్డ జీవితంపట్ల పరిశీలనా దృష్టి, విమర్శనా దృష్టి అలానే నిలచిపోయాయి అతనిలో. బి. ఎ.లో తన పాఠ్య గ్రంథాలే కాక ప్రఖ్యాత రచయితల రచనల నెన్నిటినో చదివాడు. అనేక జీవిత సత్యాలు తెలిసి జీవితంపట్ల విశాల దృక్పథం ఏర్పడింది. అంతే కాక ఒకప్పుడు అందరను ఆకర్షించాలనే ప్రయత్నంతో ప్రారంభించిన 'టెన్నిస్' ఆటను కూడ బాగా అభివృద్ధి పరచుకొని ప్రావీణ్యం సంపాదించాడు. బి. ఎ. మొదటి సంవత్సరం కాగానే తనతో సమంగా టెన్నిస్ ఆడగలిగే వాళ్ళు కాలేజీలో ఎవరూ లేకపోవడంవల్ల ఆ పట్టణంలో అందెవేసిన ఆటగాళ్ళు ఆడే టౌన్‌హాల్ టెన్నిస్ క్లబ్బులో చేరాడు.

టౌన్‌హాల్ క్లబ్బులో చేరిన కొన్నిమాసాలు అనంతరం ఓ సాయంత్రం టెన్నిస్ సెక్రటరీ రాంబాబును పిలిచి ఆ అమ్మాయిని తనకు, తనను ఆ అమ్మాయికీ పరిచయం చేశాడు.

"ఈమె మిస్ ఇందిర. రిటైర్డ్ హైకోర్టు జడ్జిగారి అమ్మాయి. ఈ మధ్యనే మనవూరు వచ్చి స్థిరపడ్డారు."

ప్రాణం, రక్తం పోసుకొన్న దంతపు శిల్పం తన ఎదుట సాక్షాత్కరించి నట్లైంది రాంబాబుకు. పరిమళాలు వెదజల్లుతూ విరబూసిన పుష్పోద్యానంలో ప్రవేశించిన అనుభూతి కలిగింది. వీణ మీటినట్లు 'నమస్తే' అన్న శబ్దంరాగా తను ప్రతి నమస్కారం చేసాడు.

ఇందిరకు అప్పటికే టెన్నిస్‌లో కొంత ప్రవేశం ఉంది. ఆ వూరు రాగానే తండ్రి ప్రోద్బలంతో దానిని అభివృద్ధి చేసుకోడానికి టౌన్‌హాలు క్లబ్బులో చేరింది. మెళకువలన్నీ బాగా తెలిసిన జూనియర్ మెంబరవడం వలన అవసరమైన అభ్యాసం లభిస్తుందని ఇందిరకు తగు శిక్షణనీయవలసిందిగా రాంబాబును కోరాడు టెన్నిస్ సెక్రటరీ.

ఇందిర సాన్నిధ్యంలో రాంబాబు మనసు దూది పింజలా తేలికై ఎటో విహరించేది. ఈ ముగ్ధ మోహన సుకుమారికి టెన్నిసేమిటి అనుకొనే వాడు. ముఖ్యంగా మొదటి రోజుల్లో ఇందిర 'సర్వీస్' చేస్తున్నపుడు, ఒక చేతితో బంతిని పైకి విసరి రెండవ చేతితో బలాన్నంతా కూడ గట్టుకొని దానిని కొట్టే భంగిమ ప్రసాదించే పరవశత్వాన్నుండి కోలుకొనేటప్పటికి ఆ బంతి తనకు దగ్గరగా ఎక్కడో పడేది.

"హల్లో మిస్టర్ రావ్. ఇలా అయితే నాకు టెన్నిస్ వచ్చినట్టే. మరొకర్నెవర్నయినా చూడ మంటాను సెక్రటరీని" అని ఫిర్యాదు చేసేది ఇందిర.

కాని కొద్ది రోజులకే ఇందిర సరిగా ఆడలేక పోయినా సరే తన ప్రావీణ్యంతో ప్రతి బంతిని త్రిప్పికొట్టి ఆటలో ఆసక్తిని పోషించేవాడు రాంబాబు.

"అయామ్ సారీ. మీకు చాల విసుగెత్తిస్తున్నట్టున్నాను. నాతో ఎక్కువసేపు ఆడవద్దు. బాగా ఆడేవాళ్ళతో మీరు కొంతసేపు ఆడుకోండి." అనేది ఇందిర.

"మరేం ఫరవాలేదులెండి. నేనేమీ వింబుల్‌డన్ ఛాంపియన్ నవడంలేదు" అనేవాడు రాంబాబు.

టెన్నిస్ నేర్పడం ప్రారంభించిన కొన్ని రోజుల తరువాత రాంబాబు అడిగాడు ఇందిరను.

"మిమ్మల్ని కాలేజీలో ఎక్కడా చూడడం లేదు. వచ్చే సంవత్సరం చేరుతారా ?

---

ఒకాయన ఇంకొకర్ని అడిగాడు 'రోజుకు ఎన్నిసార్లు గడ్డం గీస్తావ్?

'ఓ నలభైసార్లు'

'నీ కేమన్నా పిచ్చెక్కిందా ఏం'? అవతలి వ్యక్తి అదిరిపోయాడు.

'లేదండీ! నావృత్తి అది' ఇవతల వ్యక్తి తాపీగా ఇచ్చిన సమాధానం.

మంగయ్య (మార్కాపురం)

---

"లేదండీ, ఒక సంవత్సరం క్రితం వరకు కాన్వెంటులో చదివి మెట్రిక్ పాసయాను. తరువాత నాన్నగారే ఆపించేసారు. ఆడపిల్లలకు, ముఖ్యంగా ఉద్యోగాలకు పోనివాళ్ళకు ఇప్పటి కాలేజీ చదువులు ఏవిధంగానూ ఉపయోగపడవని నాన్నగారి అభిప్రాయం. కొద్ది రోజులలో ఆయన ఎలాగూ రిటైరై పోతున్నారు కాబట్టి నా విద్యాభ్యాసం బాధ్యత ఆయనే నెత్తినేసుకుంటానని చెప్పి నన్ను కాలేజీలో చేరనీయలేదు. రిటైరైన పిదప నాకు చదువు చెప్పడం ద్వారా ఆయనకు కాలక్షేపం జరుగుతోంది. మనసుకు హాయి గొలిపే విద్య నాకు లభిస్తోంది. నాన్నగారి విద్యావిధానం అద్భుతం. ఒక్కొక్క పాఠ్యభాగాన్ని పరిచయం చేసి కొన్నాళ్ళు నన్ను పరిశీలిస్తారు. ఆసక్తి చూపుతున్నట్టు అనిపిస్తే ఆ విషయం లోతులన్నీ క్షుణ్ణంగా గ్రహించేటట్టు చేస్తారు. లేకపోతే పూర్తిగా వదిలివేస్తారు. ఈ ఆదివారం మీరు మా ఇంటికి ఎందుకు రాకూడదూ, నాన్నగారిని పరిచయం చేస్తాను."

ఆ ఆదివారం రాంబాబు ఇందిర ఇంటికి వెళ్ళాడు. ఉత్సాహంతో పరిచయం చేసింది ఇందిర రాంబాబును తన తండ్రికి. కాని మాటలలో ఆయనకు తనంటే ఏదో సుభావము గోచరించింది రాంబాబుకు. ఇందిరకు ఆయన ఇస్తున్న శిక్షణ గురించి తప్ప మరేమీ మాటాడలేకపోయాడు. తరువాత ఇందిర ఇంటికి వెళ్ళాలన్న కోరిక కలుగలేదు.

ఇందిర రాంబాబు హృదయానికి క్రొత్త సంచలనాన్ని తీసుకొచ్చింది. యౌవనారంభంలో అమ్మాయిలను చూచినపుడు కలిగిన అవ్యక్తానుభూతుల అర్థాలు ఇప్పుడు స్పష్టరూపం దాల్చాయి. రోజులు దొర్లుతుండగా నిత్యము చలాకీగా మసలుతూ మెరుపుతీగెలా దర్శనమిచ్చే ఇందిర హృదయమంతా ఆవరించింది.

బి. ఎ. పరీక్షా ఫలితాలు తెలిసిన రోజున తన ఆనందాన్ని ముందు ఎవరితో పంచుకోవాలో తెలియలేదు రాంబాబుకు. వెంటనే ఇందిర ఇంటికి పరుగెత్తాడు. యూనివర్సిటీ అంతకు, ఇంగ్లీషు భాషలో రెండవ తరగతి లభించే చాల కొద్దిమందిలో తనొకడయ్యాడు.

రాంబాబును చూడగానే హృదయపూర్వకాభినందనలు తెలిపి "తరువాత ఏం చేస్తారు ?" అని ప్రశ్నించింది; ఇందిర. నిజానికి ఆ ఆలోచనే అంతవరకు రాలేదు రాంబాబుకు.

"నూతన పంథాలో చదువు నేర్చుకుంటూ దేశ పోకడలన్నీ ఆకళింపు చేసుకుంటున్నారుగా! ఏం చేస్తే బాగుంటుందో మీరే చెప్పండి." అన్నాడు రాంబాబు.

"ఐ. ఎ. ఎస్.కు వెళ్ళండి"

ఆజ్ఞాపిస్తున్నట్టుగా వినిపించాయి ఆ మాటలు. ఆ మాటలలో ఎన్నో అర్థాలు గోచరించాయి. ఇందిర తన సొత్తైతే అని అనుకున్నపుడల్లా కనుల ముందు నిలచే అంతస్థుల అంతరాలు తొలగిపోడానికి దివ్యమైన సూచన అది. ఇందిర హృదయాంతరాళంలో మెదులుతున్న వరుని యోగ్యతలలో అదొకటేమో !

"తప్పకుండా పాటిస్తాను మీ సలహాను. ఎమ్. ఎ. చదివితే దానికి చాల సహాయకారిగా ఉంటుంది. ఇప్పుడే అప్లికేషన్ పడేస్తాను" అని వూహలతో మరో లోకంలో విహరిస్తూ ఇంటికి చేరిన రాంబాబు తనకు ఎదురైన దృశ్యాన్ని చూసి కొయ్యబారిపోయాడు.


గుండె జబ్బుతో ఆకస్మికంగా మరణించాడు తండ్రి.

తేలికగా ఎగిరే గుండెకు మణుగులకొద్దీ బరువును కట్టినట్లైంది. కలలు కూడ ఒక రూపానికి చేరుకోకుండానే బాధ్యతలు నెత్తిన పడ్డాయి. కృంగదీసే ఆలోచనలకు దూరం కాడానికి వూరిలోనే ఉన్న ఒక బాంక్‌లో గుమాస్తాగా చేరాడు. వీలయినపుడల్లా ఇందిర స్వయంగా వచ్చి రాంబాబు మనసును తేలిక పరచడానికి ప్రయత్నించేది. నెలల అనంతరం రాంబాబు తిరిగి టెన్నిస్ రేకెట్‌ను ముట్టాడంటే దానికి ఇందిరే కారణం.

సంవత్సరం గడిచేసరికి ఇందిర కట్టే కట్టు కట్లతో తనకు కలిగిన అఘాతాన్నుండి చాలవరకు కోలుకున్నాడు రాంబాబు. అంతే కాక ఒకరోజున తన

మహిళల పొదుపు రక్షణ నిధికి మదుపు
పురుషుల శక్తి దేశానికి రక్షణ నిధి

పండ్లను మెరయునట్లు చేయుటకు
నోటిని శుభ్రపరచుటకు
వైటోడెంటునే వాడండి.




శ్రీవత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్
ప్రైవేట్ లిమిటెడ్, మదరాసు-30.

NAVIN

కీళ్ళ నొప్పిని
పోగొట్టుకోండి ఇదుగో
అమృతాంజనము

శమనం కలిగించే 10 రకాల ఔషధాలు చేరి ఉండడంచేత అమృతాంజన్ అమోఘమైన శీఘ్ర నివారిణి. అతి నాజూకుగా ఉపయోగించుకోవచ్చు కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ల కీర్తిపొందిన నమ్మకమైన ఇంటిమందు. అమృతాంజన్ కండల నొప్పులకు, బెణుకు, తలనొప్పి, గుండె జలుబు ఇతర నొప్పులు జలుబులు బాధలకుకూడా అమోఘమైనది. సంసార తాపత్రయాలు వాతావరణపు మార్పులు నొప్పులు, జలుబులు ఇతర బాధలు,కలిగిస్తాయి, అవసరానికి అనువుగా ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.

అమృతాంజన్ 10 రకాల
ఔషధాలు చేరిన మందు




అమృతాంజన్ క్రొత్తగా అట్టపెట్టెలో వస్తూంది. సీసా 'అలూ' క్యాప్‌తో సీలుచేసి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ




# వక్రగతులు

కలలకు తిరిగి జీవం కూడా పోసింది ఇందిర. ఐ. ఎ. ఎస్. ఫలితాలు పడిన రోజున వార్తా పత్రికలో ఎన్నికైన వారి పేర్లన్నిటిని చూపిస్తూ.

"మిస్టర్ రావ్, ఈ పేర్లలో మీ పేరును ఎప్పుడు చూపిస్తారు ?" అని అడిగింది.

వెంటనే ఐ. ఎ. ఎస్.కు సంబంధించిన వివరాలన్నీ తెప్పించి దానిలో మనసు లగ్నంచేసి మరుసటి సంవత్సరం పరీక్షకు హాజరయాడు. కాని ఎదురైన ఫలితం చాల కృంగదీసింది. కొద్ది మార్కులతో ఇంటర్వ్యూ తప్పిపోయింది. సంగతి తెలిసిన ఇందిర అమితమైన విచారం వ్యక్తం చేస్తూ అంది.

"మిస్టర్ రావ్. నేను చాలా పొరపాటు చేశాను. ఈ విషయంలో నాన్నగారు ఎంత సహాయం చేయగలిగి ఉండేవారో పూర్తిగా మరచిపోయాను. ఈ సారి మీరు నెగ్గడం ఖాయం. ఈ రోజే మీ సంగతి నాన్నగారికి తెలియజేస్తాను. ఆయన తప్పక సహాయం చేస్తారు."

ఆశించిన దానికంటె అధికమైన సహాయం లభించింది రాంబాబుకు ఇందిర తండ్రి దగ్గర నుండి. తనకు గడచిన సుమారు అరువది వసంతాలలోను విశేషానుభవాన్ని జీర్ణించుకొని జీవితపు సంజ చీకట్లు ముసురుకుంటున్నా అలసట ఛాయలు లేని వ్యక్తి ఆయన. తను ఆర్జించిన విజ్ఞానంతో ఊహాంతో ఎన్నో నూతన మార్గాలను నిర్మించారాయన. జీవితంలో అడుగు పెడుతున్న కొందరు యువతీ యువకులనేరి వారిపై ఆ మార్గాలను ప్రయోగించి వాటిని వారికి అందజేయాలని ఆయన ధ్యేయం. మొదట ఇందిర లభించిన దాయనకు. ఇందిరతో ప్రయోగం ఒక కొలిక్కి చేరకుండానే ఇందిర పట్టుతో రాంబాబు వైపు కూడ దృష్టిని సారించాల్సి వచ్చినది. అయితే అది ఆయనకు ఏవిధమైన ఆటంకాన్ని ఆశాభంగాన్ని కలిగించలేదు. ఇందిర ప్రయోగంతో ఒక శ్రేణికి చెందితే రాంబాబు పూర్తి వైవిధ్యంతో మరొక శ్రేణికి చెందాడు. ఆయన ఉత్సాహం యినుమడించింది. రాంబాబులో నిద్రాణమై ఉన్న నేక భావాలను వెలికితీసి ఒక విలక్షణమైన వ్యక్తిత్వం ఏర్పాటు చేశాడు ఆయన తన సహచర్యంలో.

తిరిగి ఐ. ఎ. ఎస్. పరీక్షలు రాసినపుడు ఏ విధమైన వెర్రిభావం కలుగకపోగా పరిపూర్ణ సంతృప్తితో ఈ సారి నెగ్గడంలో సంశయం లేదనుకున్నాడు రాంబాబు. భవిష్యత్తుని గూర్చిన కలలు ముందెన్నడూ లేనంత దట్టంగా ముసిరాయి. మంచి హోదాతో చిల్లర బాధ్యతలు కాక అతి ముఖ్యమైన బాధ్యతలుండే ఉద్యోగం లభిస్తుంది. తను నిర్వహించే ప్రతి బాధ్యత తన ధీశక్తికి మరింత పదునుబెట్టి తన వ్యక్తి గౌరవాన్ని ఇనుమడింప చేస్తుంది. చూపరుల నిట్టే ఆకర్షించే విగ్రహాన్నిప్పటికే కలిగి ఉన్నాడు. తను భవిష్యత్తులో దూసుకు పోవడం తథ్యం. ఇందిర తోడు లభిస్తే తన జీవితం ఇంకా శోభిస్తుంది. ఈ విషయంలో ఇందిర మనసు తెలుసుకొనే ప్రయత్నం ఎన్నడూ చేయలేకపోయాడంతవరకు. దానికి ఇందిర జన్మించిన కుటుంబ సంస్కారమ్, తనలో

ముఖ్యమైన అర్హతలు అడ్డొచ్చాయి. ఇందిరను ఒక సాధారణ వ్యక్తి భార్యగా వూహించి తనెప్పుడు దురాశ పడలేదు. నిరంతరం ఉత్సాహం, విజ్ఞానం, సౌందర్యం ప్రవహించే ఇందిర ముందు వెలవెల బోకుండ నిలిచే వ్యక్తిత్వం గల పురుషులు బహు కొద్దిమంది ఉంటారని అతని భావం.

స్థూలంగా చూస్తే తనకు కలుగుతూన్న వ్యక్తిత్వం ఇందిరవల్లనే మలచబడింది. ఆ వ్యక్తిని ఇందిరకే అర్పిస్తే దానికి మించిన భాగ్యమేముంది? ఇందిరకు మటుకు తన జీవితం రాణించడానికి ఇంతకు మించిన అర్హతలు గల వరుడు ఎక్కడ లభిస్తాడు ?

ఇంటర్వ్యూకు పిలుపు అందిన రోజున అదే తగిన తరుణంగా భావించి తన మనసులోని మాటను వెల్లడి చేయడానికి అమితోత్సాహంతో ఇందిర ఇంటికి బయలుదేరాడు రాంబాబు.

ఇందిరే తలుపు తెరచింది. తలుపు తెరుస్తూనే 'హలో రావ్, నువ్వు సమయంలో ఇక్కడకు వస్తే ఎంతో బాగుండునని ఇప్పుడే అనుకుంటున్నాను. నీకో తీయటి వార్త చెప్పబోతున్నాను'' అంది పట్టలేని ఆనందంతో.

''నేనూ నీకో శుభవార్త చెబుదామనే వచ్చాను'' అన్నాడు రాంబాబు.

''ఊహూ, నేను చెప్పబోయే దానిముందు నీ వార్తైనా దాసోహం అనాల్సిందే. ఉండు, ఇప్పుడే వస్తాను.'' అని లోపలకు పరుగెత్తింది.

దేనినో చేతులతో వీపువెనుక దాచి చిరునగవుతో మెల్లగా అడుగులు వేసుకుంటూ రాంబాబు దగ్గరకు వచ్చి అంది.

''చెయ్యి చాచు''

గుండెలు దడదడలాడాయి రాంబాబుకు. అప్రయత్నంగా చెయ్యి తనంతతానే లేచింది. తను దాచి తెచ్చిన వస్తువును రాంబాబు చేతిలో ఉంచుతూ

''ఇప్పుడు చెప్పు'' అంది ఇందిర.

దానిని చూడగానే లోకమంతా తన కనుల ముందు తల క్రిందులైనట్టయింది. రాంబాబుకు. ఇందిర పెండ్లి శుభలేఖ అది !

ఇందిర చెప్పుకు పోయింది.

''ఎవరో తెలుసా ఆయన ? ఎవరో కాదు బావే! ఇంతవరకు అమెరికాలో డాక్టరేట్ చేశారు. నిన్ననే బొంబాయి చేరినట్టు వైరు వచ్చింది. కొద్ది రోజుల క్రితమే నాన్నగారు అడిగారు నా ఉద్దేశం ఏమిటని. ఏమీ తెలియనట్టు క్రొత్తగా అలా అడగడం ఎంతో సిగ్గనిపించింది. బావ ఎంత చిలిపి వాడని ! అందగాడు కూడాను. అభ్యంతరం ఎలా ఉంటుంది ? చిన్నప్పటినుండి అనుకున్నదేగా ! రేపిక్కడకు చేరుకుంటారు. నాకో మాంచి అన్నయ్య దొరికాడని నిన్ను పరిచయం చేస్తాను.''

అక్కడ నిలువలేక గిర్రున వెనక్కు తిరిగి వచ్చేశాను.

క్షణం ఆ వూరిలో ఉండ మనసు నిరాకరించింది. తల్లికేదో చెప్పి చాలా రోజులపాటు ఏవేవో ఊళ్ళు తిరిగాడు. అక్కడక్కడ స్థిరపడ్డ చాల మంది స్నేహితులను సందర్శించాడు. అనాలోచితంగా వచ్చిపడ్డ స్నేహితుడిని చూచి కొందరు విస్తుపోయారు. కొందరు సంతోషంతో ఆహ్వానించారు. కాని తుఫానులో ముక్కలయిన నావలా ఉన్న తన మనస్థితి ఎవరికీ చెప్పుకోలేకపోయాడు. చివరికి అశాంతితో నిండిన మనసుతోనే తనమేనమామ ఉంటున్న ఆ గ్రామానికి చేరుకున్నాడు.

ఉదయం నోటితో పండుంపుల్లతో వీధి అరుగు మీద నిలబడి పళ్ళు తోముకుంటూండగా ఎదురింటి గుమ్మంముందు ముగ్గులు పెడుతూ పరికిణి ఓణీలతో ఉన్న ఓ అమ్మాయి కనిపించింది రాంబాబుకు. పొడవాటి వాలుజడ చివర నేలను జీరాడుతుండగా, వంగుని, అప్పుడప్పుడు కొన్ని చుక్కలను ఒక కాలితో తుడిచేస్తూ, కొన్ని గీతలు వేసి కొంతసేపు ఆలోచిస్తూ, ఏదో క్రొత్త ముగ్గు వేయడానికి ప్రయత్నిస్తోంది. పల్లెటూర్లలో అందమైన ఆడపిల్లలుంటారనిపించింది రాంబాబుకు.

మొహం కడగడానికి తను నీళ్ళు తెచ్చుకోవడం మరచిపోయినట్టు గ్రహించి మేనమామ కూతురు పదేళ్ళ పార్వతికోసం 'పారూ' అని కేకపెట్టాడు వెనక్కు తిరిగి. 'వస్తున్నా' అన్న జవాబుతో పార్వతి పరుగున బయటకు వచ్చింది. నీళ్ళు కావాలని చెప్పబోయి ఇటు చూసేసరికి ఎదుటి గుమ్మం ముందు ఎవరూలేరు. అసంపూర్తిగా వదిలి వేయబడ్డ, ముగ్గూ, కొంత సున్నం నేలమీద ఒలిగి పోగా ప్రక్కనేపడి ముగ్గుతో నిండిన కొబ్బరి చిప్ప కనిపించాయి.

> "బంధువుల్ని వొదులుకోవటం చాలా కష్టంగా వుంటుంద కదూ!" బంధుప్రీతిగల ఓ పెద్ద మనిషి ప్రశ్న.
>
> 'కష్టమా! బాబోయ్ దుస్సాధ్యం' బంధుభీతిగల మరో పెద్ద మనిషి సమాధానం.
>
> రంగారావు (మద్రాస్)

తను పెట్టిన గావుకేకతో, ఇంటి వాసాలనంటుతూ నిలబడ్డ తనను చూసి బెదిరి లోపలకు పారిపోయి ఉంటుందనుకున్నాడు.

''నేను లోపలకు పోయి మొహం కడుక్కుంటాను గానీ, నీవు ఆ ఇంటికి వెళ్ళి, ఆ అమ్మాయి ఎవరో, ముగ్గులు పెట్టుకోమని చెప్పు.'' అని పార్వతి అటుపరిరుగెత్తగా తను లోపలకు నడిచాడు.

తరువాత పార్వతి చెప్పింది.

''ఆ అమ్మాయి సరోజక్కయ్య బావా. సరోజక్క ఎంత తెలివైనదో తెలుసా ? మా వూర్లో ఉన్న ఎనిమిది క్లాసులూ చకచక చదివేసి ఫస్టున పాసయిపోయింది. ఇక్కడ చదవడానికిక క్లాసులు లేనందువల్ల రెండు మూడేళ్ళనుండి వూరికనే ఉంది. బోలెడు పుస్తకాలు చదువుతూంటుంది. నాకు ఎన్నో కథలూ ఇంకా బోలెడు సంగతులు చెబుతుంది.''

కొన్ని దినాలు ఆ గ్రామ పరిసరాలు చూస్తూ గడపిన పిదప కొంత మనశ్శాంతి చిక్కి పోగొట్టుకున్నదేదో తిరిగి లభించిన అనుభూతి కలిగింది రాంబాబుకు. ఒక రోజున తన మామయ్య నడిగాడు.

''ఇక్కడ నేను చేయగలిగిన ఉద్యోగం ఏదైనా ఉందా'' అని.

''నీ చదువుకో [illegible] కావాలంటే [illegible] ఇక్కడ ఉద్యోగం చేసే టైము నీకు'' అన్నాడాయన.

వివరాలేవీ చెప్పకుండా క్లుప్తంగా ''ఇంటర్వ్యూకు వెళ్ళలేదు మామయ్యా'' అని జవాబు చెప్పాడు రాంబాబు.

''పోనీ, నీ భవిష్యత్తుని తలచుకొని మేము మురిసి పోతుంటే ఇదా నీవు చేస్తున్నది. మీ అమ్మ చూస్తూ ఎలా వూరుకుంది ? ఆవిడకు తెలుసా నీవు చేసిన ఘనకార్యం ?''

''జరిగిపోయిన దానికేమిటిగాని, మీ వూరు నాకు చాల బాగుంది. ఇక్కడే ఉండిపోదామనుకుంటున్నాను. నాకు ఉద్యోగమేమీ చూడకపోతే మీ ఇంట్లోనే ఉండిపోతాను'' అని తుంచేశాడు రాంబాబు.

రాంబాబు మనసు మార్చడానికి మేనమామ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. అప్పుడే ఉన్నత పాఠశాలగా మార్చబడుతున్న ఆ వూరి బడిలో పంతులు పనితప్ప వేరే ఉద్యోగం కనిపించలేదు ఆ పల్లెటూర్లో.

ఆ విధంగా రాంబాబు బడిపంతులు అయ్యాడు.

మరి రెండు సంవత్సరాలు గడిచిన తరువాత సరోజతో వివాహం జరిగింది. అదే పాఠశాలలో మధ్యమ తరగతులకు పాఠాలు చెప్పే మరో మాష్టారు కుమార్తె సరోజ.

అతి ప్రశాంతంగా జీవనం గడిపే చాల అరుదైన పల్లెటూర్లలో అదొకటి. జమీందార్ల బెడదలు, మునసబు కరణాల మధ్య కక్షలు, ముఠాలు, వైరాలు వగైరాలు ఆ గ్రామ ప్రజలకు అట్టే అనుభవంలేదు. అందువల్ల రాంబాబు ఉత్త బడిపంతులుగా ఉండిపోక అనేక విధాల ఆ గ్రామానికి సహాయకారి కాగలిగాడు. తన నివాసం అక్కడ ప్రారంభం కాగానే సమసమాజంలో ప్రజలకు కావలసిన అవసరాలేవో ప్రజలందరు గుర్తించేటట్టు చేసి ఆ గ్రామంలో నూతన చైతన్యాన్ని తీసుకు వచ్చాడు. సమాజాభివృద్ధి పథకాలెన్నో ఆ గ్రామంలో నిర్వర్తింప బడ్డాయి. తరచుగా మంత్రులు వాళ్ళను వీళ్ళను వెంట బెట్టుకొని వచ్చి ఆ గ్రామాన్ని చూపడం కద్దు. నేను వెళ్ళిన ఆనకట్ట విషయం కూడ ప్రథమంగా ప్రభుత్వం దృష్టికి తెచ్చినది రాంబాబే.

ఎటో చూస్తూ రాంబాబు తన కథనం ముగించాడు.

'ఇందిరను కలుసుకోవడం ఎప్పుడైనా తటస్థించిందా' అని అడగాలనిపించింది. ప్రశ్న వేయడానికి ముందుగానే నా మనసులో భావాన్ని పసిగట్టి రాంబాబు చెప్పాడు.

''ఇందిరను కలుసుకోవాలన్న కోరిక చాలసార్లు ఉదయించింది తరువాత. ఇందిర విషయంలో సమాధానపడడం చాల తేలికగానే జరిగింది. భగవంతుడు ప్రసాదించిన దేవత సరోజ. ఇందిర విషయంలో ఆశాభంగం కలిగిన మాట నిజమే అయినా ఇందిర నన్ను మోసం చేసింది అన్న భావం నాకెప్పుడూ కలగలేదు. ఇందిర అంతరంగాన్ని గ్రహించాలని ఏ మాత్రం ప్రయత్నించినా విష

టం ముందే తెలిసేది. కాని నాకు అనిపిస్తున్న దేమిటంటే, అటువంటి విషయమేదో ఉంటుందని వ[...] అనుమానించి, ఆ నిజం వెల్లడి య్యితే ఆ [...]చి నిరాశకు లోనయ్యే ధైర్యం లేక వా[...] ప్రయత్నాన్ని కొ[...]యక పోయిందా [...] వాళ దారు వేసిందని. అందువల్ల ఈ విషయంలో ఎక్కడైనా మోసం అన్నది జరిగితే అది [...] మనసే తనను మోసం చేసుకుంది."

"ఇందిర హృదయం అతి నిర్మలమైనది. అమాయకమైనది. సూటిగా ఆలోచించడం తప్ప వాటికి మలుపులుంటాయని తెలియదు. అటువంటి కోరిక నాలో ఉద్భవించే అవకాశం ఉందని కూడ తలచి ఉండదు. బహుశా ఇందిర తండ్రి ఆ అవకాశాన్ని పసిగట్టి మొదట మేము కలిసినపుడు నా పట్ల కనబరచిన ముభావం ద్వారా ఆ విషయంలో ఆశలు తగుల్చుకోవద్దని సూచించి ఉంటారు. అంత సున్నితమైన సూచనను గ్రహించే శక్తి ఆ వయస్సులో ఉన్న హృదయానికి ఉండడం కష్టం. ఇందిర ప్రకృతి ఆయనకు బాగా తెలిసి ఉన్నదే. అందువల్ల ఇందిరను హెచ్చరించ వలసిన అవసరం ఆయనకు ఎప్పుడూ రాలేదు. కాగా ఇందిర హృదయం ఏ కారణాన్నైనా అనాక్రాంతమైనదేమోనన్న సం[...]య ని[...]ంచుకో[...]డా కి ముహూర్తం నిర్ణయించే [...]ం[...] ఇందిరనే

# వక్రగతులు

అడిగి చూసారు. ఆయన అంచనా తప్పలేదు. నా పట్ల ఆయ[...]కు అ[...]వాత తరువాత కలిగిన సుహృద్భావాన్ని బట్టి, ఇందిర ఏ కారణాన్నైనా నాపై మొగ్గు చూపిస్తే ఆయనకు ఏ విధమైన అభ్యంతరం ఉండి ఉండేది కాదనే నా నమ్మకం.

"నేను ఆకస్మికంగా అంతర్ధానం కావడానికి కారణం ఇందిర తండ్రి ఒక్కరే గ్రహించిఉంటారు. ఇందిర ఇప్పటికి కూడ అసలుకారణం గ్రహించి ఉండదు. తండ్రి కూడ చెప్పిఉండడు. అది నుండి నన్ను సోదరునిగానే భావించి ఉంటుంది. తనకు వివాహం కాబోతోందని, తనూ ఒక పెద్ద దానిగ అవబోతోందని తెలిసిన వెంటనే నాపట్ల తనకున్న భావాలన్నీ ఒక్కసారిగ వ్యక్తంచేసి ఉంటుంది. దురదృష్ట వశాత్తు వాటిని స్వీకరించే స్థితిలో నేను ఉండలేదు. ఇందిర ఎప్పుడు నా స్మృతి లోకి వచ్చినా ఆఖరురోజు నేను విడచి వచ్చిన ఇందిరే గుర్తుకు వస్తుంది. ఆ రోజు చూపిన అప్యాయత, చనువు, అధికారాలే పదేపదే మనసులో మెదులుతాయి.

"ఇందిరను చూడాలన్న ప్రగాఢమైన కోరిక అప్పుడప్పుడు కలుగుతున్నా వెళ్ళలేక పోతున్నందుకు కారణం ఒకే ఒకటి. పోయినసారి ఏ స్థితిలో చూసానో అదే ఇందిర నా ముందు ప్రత్యక్షమవుతుంది. అదే ఆప్యాయత, అదే చనువు, అదే అధికారంతో ఐ. ఎ. ఎస్. ఇంటర్వ్యూకు ఎందుకు వెళ్ళలేదని ప్రశ్నిస్తుంది. భవిష్యత్తుని సర్వ నాశనం చేసుకున్నానని దురపిల్లుతుంది. ఇంటర్వ్యూకు ఎందుకు వెళ్ళలేకపోయానో నిజం చెప్పే శక్తి నాలో లేదు. నిజాన్ని కప్పిపుచ్చి కల్లిబొల్లి కారణాలతో ఇందిరను సంతృప్తి పరచే నేర్పుగాని మోసం చేయాలన్న కోరికగాని లేవు."

ఇద్దరం లేచాం. వెన్నెల రాత్రులు. చంద్రుని మెత్తని కాంతిలో ఆ పరిసరాలన్నీ వెండిమలామా చేయబడి నట్లున్నాయి.

ఆ గ్రామంతో పెన వైచుకుపోయిన అతని జీవితం, ఆ గ్రామం పట్ల అతనికున్న అనురాగం తెలియవచ్చిన 'తరువాత ఎప్పుడైనా ఆ గ్రామాన్ని వదలి పట్టణాల వైపు పోదామన్న కోరిక కలిగిందా ?' అని అడుగుదామన్న ప్రశ్న లోలోనే అణగి పోయింది.

రాంబాబు ఇంటిని సమీపిస్తూండగా కొన్ని సంవత్సరాల అనంతరం అక్కడ ఏర్పడ బోయే కృత్రిమ సరస్సు, అదే వెన్నెల కాంతిలో అందులోని చిరు కెరటాలు వెదజల్లే తళతళలూ లీలగా కనుల ముందు మెదిలాయి. ★




దైవజ్ఞ పోతూరి శ్రీరామమూర్తి

### గ్రహస్థితి

మిధునంలో రాహువు, తులలో సూర్య బుధులు, వృశ్చికంలో కుజ శుక్రులు, ధనస్సులో కేతువు, మకరంలో శని, మీనంలో గురువు, మేష వృషభ మిధున కటకాలలో చంద్రుడు.

### ఈ వారము ధరలు

మిర్చిధర క్రమంగా పెరుగుతుంది. ప్రత్తిధర ముందు మందీ, వారం రెండవ భాగంలో తేజీ, బెల్లంధర కొద్దిగా తగ్గుతుంది. వేరుశనగపప్పు ధర తగ్గుతుంది. శనగల ధరలో మందీ సూచనలున్నవి.

## 1-11-1963 శుక్రవారము మొదలు 7-11-1963 గురువారము వరకు

### మేషం :

**(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)**

కార్యభారం పెరుగుతుంది. ఇతరుల వలన ఇంతకు ముందున్న చిక్కులు తీరిపోతవి. కుటుంబంలో శుభ సంతోష సూచనలు తెలుస్తవి. విశేషంగా ఖర్చులు తగిలే సమయం. మాటలలో తొందరను తగ్గించుకొనటం అవసరం. ఆరోగ్యం తగ్గుతుంది. వివరం తెలియకుండా వస్తువుల మీద దండగ ఖర్చులు చేస్తారు. వ్యవహారాలు శ్రమగా ఉన్నా సవ్యమార్గంలో పూర్తి అవుతవి. బంధువుల నుంచి, స్నేహితులనుంచి నిష్ఠురాలు రాగల సూచనలున్నవి. ముందు ముందు మీ పనులకు ఒక నిర్ణయం జరుగతగిన సమయం. ఈ సమయంలో ఇతరుల సలహాలను ఆలోచించి అనుసరించటం అవసరం. 2, 4 తేదీలలో స్థిరాస్థుల వృద్ధి సూచనలు, వ్యవహార జయము.

### వృషభం:

**(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)**

స్వశక్తి బాగుంటుంది. స్వేచ్ఛగా అభివృద్ధికి పోగలుగుతారు. డబ్బు కొద్దికొద్దిగా పొదుపు చేసి ఒకేసారి వినియోగించ గలుగుతారు. వ్యాపారం వంటి వృత్తులలో అభివృద్ధి కలుగుతుంది. వ్యవహార రంగంలో రాజీ మార్గంలో పోవటం మంచిది. కుటుంబంలో సాధారణమైన సుస్తి సూచనలు కనుపిస్తవి. క్రొత్త మనుష్యులతో పరిచయం లభిస్తుంది. అనేక సందర్భాలలో వెదుక బోయిన తీగే కాలికి తగిలినట్లుగా పనులు కలిసివస్తవి. పిల్లల నిమిత్తం శ్రమ పడవలసి వస్తుంది. భాగస్తులతో కలిసి చేయుపనులు పెద్దగా ఫలించవు. మిమ్ములను గౌరవించినట్లే నటిస్తూ చాటున అపకారం చేయటానికి ప్రయత్నించేవారుంటారు. ప్రయాణాలు లాభించవు.

* * *

### మిధునం :

**(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)**

ఎదటివారి సమాధానం వచ్చేవరకూ మీ అభిప్రాయం గుప్తంగా ఉంచుకొనటం అవసరం. ఈ సమయంలో మీరు ఇతరులకు చేసే సహాయం రాణించదు. శారీరకంగా శ్రమపడ వలసిన పనులను తగ్గించుకొనుటం అవసరం. ఆదాయం మామూలుగా ఉంటుంది. ఇతరుల వద్దనుంచి రావలసిన ధనం వస్తుంది. పై అధికారులను మెప్పించటం చాలా కష్టం. మిత్రుల వద్దనుంచి లాభ వార్తలు తెలుస్తవి. ఈ వారంలో తరచుగా మనస్సు చికాకు పడుతు ఉంటుంది. అయితే తగినంత కారణం మాత్రం ఉండదు.